

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్లు

# చైతన్యరథం
e-paper



సంకలనం : తెలుగుదేశం పార్టీ | 04 అక్టోబర్ 2022 మంగళవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 230

# తాలిబాన్‌ల తాత..
# డిఎస్పీ చైతన్య!






- జగన్‌రెడ్డి జమానాలో మరో ఆణిముత్యం
- తాడిపత్రి డిఫాక్టో ఎమ్మెల్యేగా డిఎస్పీ చైతన్య యాక్షన్
- వైసీపీ ప్రజాప్రతినిధులకు మించి ఓవరాక్షన్!
- బాధితులపైనే తప్పుడు కేసులు... స్టేషన్‌లో చిత్రహింసలు
- పోలీస్ స్టేషన్‌ను సెటిల్‌మెంట్‌లకు అడ్డాగా మార్చిన ఘనుడు

4

## తిరుమలలో నేడు
శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



రథోత్సవం

ధర్మవరం రైతు శివయ్య కుటుంబానికి

## ఎవరి హయాంలో ఎంత ప్రయోజనం?

- టిడిపి హయాంలో ఏడాదికి చేకూరిన లబ్ధి - రూ.33,200
- వైసిపి హయాంలో ఏడాదికి చేకూరిన లబ్ధి - రూ.30,425

6

| ఎస్. నెం. | పథకం పేరు | వైసిపి ప్రభుత్వం (3ఏళ్లలో) | టిడిపి ప్రభుత్వం (5ఏళ్లలో) |
|---|---|---|---|
| 1. | విద్యాదీవెన | 10,000 | 44,000 (ఫీజు రీఎంబర్స్‌మెంట్) |
| 2. | వసతిదీవెన | 10,000 | - |
| 3. | రైతు భరోసా | 40,000 | 37,000 (రుణమాఫీ) |
| 4. | పంటల బీమా | 1,452 | 25,000 |
| 5. | రైతు సున్నావడ్డీ | 4,121 | 5,000 |
| 6. | డ్వాక్రా సున్నావడ్డీ | 2,900 | 10,000 |
| 7. | ఆసరా | 22,802 | 20,000 (పసుపు-కుంకుమ) |
| 8. | బిసి కార్పొరేషన్ సబ్సిడీ | - | 25,000 |
| | మొత్తం | రూ.91,275/- | రూ. 1,66,000/- |

## ఇంద్రకీలాద్రిపై నేడు
శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు



శ్రీ మహిషాసుర మర్ధని దేవి

# మహాపురుషుడి మైలురాళ్లు



## నిత్య అన్నదానం

తిరుమల వచ్చిన
భక్తుల సౌకర్యార్థం
6 ఏప్రిల్ 1985న
నిత్య అన్నదాన పథకాన్ని
ప్రారంభించిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న

అభివృద్ధి, సంక్షేమ విజనరీ



### కాలేజీలు-ఫీజు (1993-2004)

ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్యను
28 నుంచి 225 కి పెంచి, ఫీజును
రూ.60 వేల నుంచి రూ.29 వేలకి
తగ్గించి, దిగువ మధ్యతరగతి
వారికి సాంకేతిక విద్యను
అందుబాటులోకి తెచ్చారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్


కుల, మత వర్గాలకు
అతీతమైన,
సమ సమాజానికి సరైన
నిర్వచనం చెప్పేందుకే
తెలుగుదేశం పుట్టింది
#100YearsOfNTR #NTRLivesOn


బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : సంచార జాతులకు ఉచిత ఇళ్లు
106
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
మూడున్నరేళ్లలో
ఒక్క ఇల్లూ కట్టలేదు
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# తాలిబాన్‌ల తాత... డీఎస్పీ చైతన్య!

## బాధితులపైనే అక్రమ కేసులు.. స్టేషన్లోనే చిత్రహింసలు

- చట్టాలను అపహాస్యం చేస్తూ పెట్టుకుని ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు బనాయిస్తూ డీఎస్పీ చైతన్య మూడు సింహాలకు మచ్చ తెస్తున్నారు. అందులో ఈ కింద తెలిపినవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇవిగాక మా దృష్టికి రాని అరాచకాలు ఎన్నో ఉన్నాయి.
- తాడిపత్రి పట్టణ సమీపంలో అండర్‌డ్రైనేజీ ఎస్టీపీ-1 వద్ద పగిలిపోయిన పైపులైనును స్వచ్ఛందంగా మరమ్మతు చేసేందుకు టీడీపీకి చెందిన కాంట్రాక్టర్ మల్లిఖార్జునరెడ్డి, ఎస్సీ సామాజికవర్గానికి చెందిన టీడీపీ కౌన్సిలర్లు మల్లిఖార్జున, విజయ్‌కుమార్ అక్కడకు వెళ్లారు. వీరిపై ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, ఆయన అనుచరులు దాడి చేశారు. ఈ ఘటనను కవర్ చేస్తున్న విలేకరిపైనా దాడి చేశారు. అక్కడే ఉన్న ఏ పోలీసు అధికారీ కనీసం ఆపే ప్రయత్నం చేయలేదు. తిరిగి టీడీపీ వర్గీయులపైనే డీఎస్పీ కేసులు నమోదు చేశారు.
- జూన్ 11-2022న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి టీడీపీ 30వ వార్డు కౌన్సిలర్ కొత్తపల్లి మల్లిఖార్జున (ఎస్సీ మాదిగ) పై అకారణంగా దాడి చేశారు. దీనిపై జూన్ 18-2022న మల్లిఖార్జున ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఫిర్యాదు చేయడానికి పోలీసు స్టేషన్‌కి వెళ్తే నిందితులపై కేసు నమోదు చేయక పోగా, తిరిగి బాధితునిపై అక్రమ కేసు పెట్టి స్టేషన్ లో చిత్రహింసలకు గురిచేశారు. ఈ కేసులో హర్షవర్ధన్‌రెడ్డి పేరు తొలగించటంపై బాధితుడు ఎస్సీ కమిషన్ ని ఆశ్రయించటంతో పాటు ప్రైవేటు కేసు వేసినందుకు గూండాలను ఇంటికి పంపి మరోసారి దాడి చేయించిన నీచ చరిత్ర డీఎస్పీ చైతన్యది. విచిత్రంగా ఈ సంఘటన సమయంలో లేనటువంటి 36వ వార్డు మహిళా కౌన్సిలర్ జింకా లక్ష్మీదేవిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు.
- తాడిపత్రి అండర్ గ్రౌండ్ డ్రైనేజీని రూ.5 లక్షల సొంత సొమ్ముతో మరమ్మతు చేయించేందుకు మున్సిపల్ ఛైర్మన్ జె.సి.ప్రభాకర్‌రెడ్డి ప్రయత్నిస్తే వైసీపీ నేతలు అడ్డుకోవడమే కాకుండా టీడీపీ నేతలపై దాడులకు దిగితే ఇంత వరకు చర్యలు లేవు.
- తాడిపత్రి సమీపంలోని గన్నెవారిపల్లె కాలనీలో మురుగు సమస్యను సొంత ఖర్చుతో పరిష్కరించేందుకు టీడీపీ సర్పంచ్ ఉమామహేశ్వర్ ముందుకొస్తే, వైసీపీ నేతలు అడ్డుకున్నారు. శాంతి భద్రతల పేరుతో టీడీపీ నేతల్ని బైండోవర్ చేశారు.
- యాడికి మండలం కోనుప్పలపాడులో టీడీపీ మద్దతుదారుడన్న కారణంతో యానిమేటర్‌ను తొలగించేందుకు ప్రయత్నించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. గొడవకు దిగిన వైసీపీ నేతలపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేసినా కనీసం కేసు నమోదు చేయలేదు. వైసీపీ వర్గీయుల ఫిర్యాదుపై టిడిపి నేతలపై ఎదురు కేసు నమోదు చేశారు. విచారణ పేరుతో డీఎస్పీ చైతన్య టిడిపి వర్గీయులను చితకబాదారు.



- 2021లో ఎమ్మెల్యే పెద్దారెడ్డి తన అనుచరులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి(జేసీపీఆర్) ఇంటిపై దాడిచేశారు. ఆ సమయంలో ప్రభాకర్‌రెడ్డి ఇంట్లో లేరు. అక్కడున్న కంప్యూటర్ ఆపరేటర్ దాసరి కిరణ్‌పై దాడి చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. జేసీ ప్రభాకర్‌రెడ్డి ఇంటిపై వైసీపీ నేతలు రాళ్లు దాడి చేస్తే.. టీడీపీ వర్గీయుల్ని నిందితులుగా చేర్చారు. పైగా టిడిపి కార్యకర్తలను స్టేషన్‌కు తీసుకెళ్లి కళ్లకు గంతలు కట్టి డీఎస్పీ చైతన్య లాఠీలు, లారీ టైర్ల ముక్కలతో చితకబాదారు. దీనిపై తన ఇంట్లోనే ప్రభాకర్ రెడ్డి నిరసన తెలిపితే కోవిడ్ నిబంధనలను సాకుగా చూపి జేసీపీఆర్ వర్గీయులపై డీఎస్పీ చైతన్య కేసులు ఎదురు నమోదు చేశారు. ఇలా అత్యధికంగా టీడీపీ వర్గీయులు, మద్దతుదారులను వివిధ కేసుల పేరుతో జైలుకు పంపారు.
- తాడిపత్రి మండలం కోమలికకు చెందిన పెద్దిరాజు, మరికొందరిపై వైసీపీ నాయకులు దాడి చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని డీఎస్పీ చైతన్య స్టేషన్‌కు తీసుకెళ్లి వారం రోజుల పాటు కౌన్సెలింగ్ పేరుతో చితకబాదారు.
- తాడిపత్రి మండలం ఆలూరుకు చెందిన పంచాయతీ ఎన్నికల్లో వైసీపీకి ఎదురు నిలిచారన్న కక్షతో టీడీపీకి చెందిన తిరుపాల్‌రెడ్డిని సొంతూరు వెళ్లకుండా అడ్డుకుని వైసీపీ నేతలు దాడి చేశారు. వారిని డీఎస్పీ చైతన్యస్టేషన్‌కు పిలిపించి చితకబాదారు.
- తాడిపత్రి మండలం వీరాపురానికి చెందిన టీడీపీ నాయకులు నంద్యాల రోడ్డులో వస్తుండగా.. బైక్ హారన్ కొట్టాడన్న నెపంతో డీఎస్పీ స్టేషన్‌కు పిలిపించి కొట్టారు.
- పెద్దరావూరు మండలంలో ఓ దళితుడి భూమి విషయంలో వైసీపీ నాయకులు దాడి చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టించుకోకపోవడంతో అనంతపురంలో స్పందనలో ఫిర్యాదు చేశాడు. విషయం తెలుసుకున్న డీఎస్పీ చైతన్య ఫోన్ చేసి కేసు విత్ డ్రా చేసుకోవాలని బెదిరించాడు.
- 2021 సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో ఆయన స్వగ్రామం, యల్లనూరు మండలం తిమ్మంపల్లి సమీపంలో కోడిపందేలను నిర్వహిస్తున్నారని డీఎస్పీ చైతన్యకు, ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఘటనా స్థలానికి వెళ్లిన డీఎస్పీ, ఇతర పోలీసు అధికారులు కోడిపందేలతో ఎమ్మెల్యేకి సంబంధం లేదని, అనామకులు కొందరు పందేలు ఆడారని తేల్చారు. కొందరిపై కేసు నమోదు చేశారు. పందెం రాయుళ్లను అరెస్టు చేసేందుకు వెళ్లిన డీఎస్పీ...పక్కనే తోటలో ఉన్న ఎమ్మెల్యేతో సమావేశం కావడం అప్పట్లో దుమారం రేగింది.
- వైసీపీ నేతలు తమ ఇంటిని కూల్చివేస్తున్నారు, న్యాయం చేయాలని సోమశేఖర్ నాయుడు, తన భార్య డీఎస్పీ ఇంటికివెళ్లారు. న్యాయం చేయకపోగా సోమశేఖరరెడ్డిని తన భార్య ఎదుటే డీఎస్పీ దుర్భాషలాడి అవమానించారు. అక్కడితో ఆగకుండా అక్రమ కేసులు నమోదు చేసి, రౌడీషీట్ తెరిచారు.
- పుట్లూరులో పాతకక్షల కారణంగా టీడీపీ వర్గీయుడు రామాంజనేయులు(ఎస్సీ), వైసీపీ నాయకుడు వివేక్ ఘర్షణపడ్డారు. వివేక్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని రామాంజనేయులు కోరినా డీఎస్పీ పట్టించుకోలేదు. కేవలం సాధారణ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.
- తాడిపత్రి మండలం కోమలిలో పాత కక్షల కారణంగా టీడీపీ వర్గానికి చెందిన నాగేంద్ర(ఎస్సీ), వైసీపీవర్గాల మధ్య గొడవజరిగింది. వైసీపీ వర్గీయులు తనను అసభ్య పదజాలంతో దూషించి, దాడి చేశారని నాగేంద్ర ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు.

## తమ్ముడే బినామీగా వ్యాపారాలు!

మద్దిపల్లి క్రిష్టారెడ్డి అనే వ్యక్తికి కడపరోడ్డులో ఉన్న స్థలం వివాదం విషయంలో పెద్దమొత్తంలో డబ్బు తీసుకుని సెటిల్‌మెంట్ చేశారు. ఇటీవల డీఎస్పీ స్వస్థలమైన తూర్పుగోదావరి జిల్లా మల్లపురాజుపేట ప్రాంతానికి తాడిపత్రి నుంచి పెద్దఎత్తున గ్రానైట్‌ను తరలించుకుపోయి దాని తాలూకా డబ్బులు చెల్లించలేదు, డబ్బుల అడిగిన క్వారీ యజమానులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. చైతన్య బినామీగా ఆయన తమ్ముడు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో పాటు చేపల వ్యాపారం చేస్తున్నాడు. ఆ వ్యాపారాలకు కావాల్సిన పెట్టుబడి అంతా చైతన్య అక్రమ సంపాదన నుంచే సమకూరుస్తున్నారు. డీఎస్పీ రాసిన ప్రత్యేకమైన రాజ్యాంగంలో తాడిపత్రి నియోజకవర్గంలోని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సొంత గ్రామం తిమ్మాపల్లిలో ఏం జరిగినా ఎవరూ పట్టించుకోకూడదు. ఎవరైనా అటు వైపు చూస్తే వాళ్ల మీద తప్పుడు కేసులు బనాయించడం ఖాయం. పేకాట క్లబ్‌లు, కోడి పందాలు జరుగుతున్నాయన్న సమాచారంతో తిమ్మాపల్లికి వెళ్లి నిందితులను పట్టుకున్న సీఐ, ఎస్సైల మీద పెద్దారెడ్డి రౌడీలు భౌతికదాడులకు దిగినా చర్యలు లేవు. తమ స్వార్థం కోసం సిగ్గు,లజ్జా వదిలేసిన డీఎస్పీ చైతన్య సొంత పోలీసు అధికారులపై వైసిపి గూండాలు దాడిచేసినా... ఉద్యోగం చేయాలంటే ఇలాంటివి భరించాల్సిందేనని నిస్సిగ్గుగా చెప్పడంచూస్తే ఆయన ఏస్థాయికి దిగజారారో విజ్ఞులైన రాష్ట్రప్రజలు అర్థం చేసుకోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు... డీఎస్పీ చైతన్య లాంటి కళంకితులు ఈరోజు తమకు అడ్డులేదని విర్రవీగొచ్చు. అయితే రేపు...రేపుకాకపోతే ఎల్లుండి... ఎప్పుడైనా తప్పుచేసిన వారు చట్టం ముందు దోషులుగా నిలబడక తప్పదు... ఇది చరిత్ర చెబుతున్న సత్యం.

# వైసిపిది గాలిబుడగ సంక్షేమం!

- ధర్మవరం రైతు శివయ్య కుటుంబానికి
- ఎవరి హయాంలో ఎంత ప్రయోజనం?
- టిడిపి హయాంలో ఏడాదికి చేకూరిన లబ్ధి రూ.33,200
- వైసిపి హయాంలో ఏడాదికి చేకూరిన లబ్ధి రూ.30,425
- టిడిపి ప్రభుత్వం చివరి మూడేళ్లలో సంక్షేమంపై రూ.2లక్షల కోట్లు
- వైసిపి ప్రభుత్వం మూడేళ్లలో పెట్టిన ఖర్చు రూ.1.65లక్షల కోట్లు





(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్రంలో గత మూడేళ్లుగా సంక్షేమం పేరుతో బడుగు,బలహీనవర్గాలు, ఎస్సీ,ఎస్టీల ప్రజలను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసగిస్తోందని తెలుగుదేశం పార్టీ ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల సందర్భంగా కౌన్సిల్ లో గణాంకాలతో సహా నిరూపించింది. వాస్తవానికి తెలుగుదేశం ప్రభుత్వ హయాంతో పోలిస్తే వైసిపి ప్రభుత్వంలో సంక్షేమంపై చేసిన ఖర్చు తక్కువేనని గణాంకాలు చెబుతున్నాయి. 2017-19 నడుమ చివరి మూడేళ్లలో టిడిపి ప్రభుత్వం సంక్షేమంపై రెండులక్షల కోట్లరూపాయలు ఖర్చుచేయగా, వైసిపి ప్రభుత్వం గత మూడేళ్లలో సంక్షేమంపై ఖర్చుచేసింది కేవలం 1.65లక్షల కోట్లు మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల కోసం తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాల్లో కొన్నింటికి పేర్లు మార్చడం, మరికొన్నింటిని రద్దుచేయడం ద్వారా తీరని అన్యాయం చేసింది. ఎస్సీ,ఎస్టీ, బిసి సబ్ ప్లాన్ ను రద్దుచేసి ఆయా వర్గాలను మోసగించింది.

ఇటీవల శ్రీ సత్యసాయిజిల్లా తాడిమర్రు మండలం ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన శివయ్య అనే రైతుకు గతమూడేళ్లలో చేకూర్చిన లబ్ధిపేరిట ముద్రించిన కరపత్రాన్ని ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి ఆయనకు అందజేయడానికి ప్రయత్నించగా శివయ్య నిరాకరించారు. పథకాలు వద్దా అని ఎమ్మెల్యే అన్యాపదేశంగా హెచ్చరిక జారీచేసినా ధైర్యంగా ఆయన అవసరం లేదని సమాధానమిచ్చారు. వాస్తవాలను గమనించిన శివయ్యలాంటి ఎందరో సామాన్యుల్లో ఇదే అభిప్రాయం ఉంది. వైసిపి ప్రభుత్వ మూడేళ్లలో శివయ్య కుటుంబానికి లబ్ధి కలిగించింది రూ.91,275 కాగా, టిడిపి ప్రభుత్వ అయిదేళ్లలో శివయ్య కుటుంబం 1.66లక్షల రూపాయలు ప్రయోజనం పొందింది. టిడిపి ప్రభుత్వ హయాంలో ఏడాదికి సగటున 33, 200 రూపాయల లబ్ధిపొందగా, వైసిపి ప్రభుత్వ హయాంలో సగటున 30,425 రూపాయలు మాత్రమే లబ్ధి కలిగింది. రైతు శివయ్య అంతకుముందు తమ పొలంలో డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకున్నందున ఆయనకు టిడిపి హయాంలో ఈ పథకం ప్రయోజనం లభించలేదు. వాస్తవానికి ఈ పథకం కూడా శివయ్యకు అమలైతే మరింత మొత్తం ప్రయోజనం చేకూరేది. ఇదిలావుంటే టిడిపి హయాంలో మద్యం రేట్లతో పోలిస్తే జగన్ రెడ్డి పాలనలో మూడురెట్లు మద్యం ధరలు పెరిగాయి. మద్యం అలవాటున్న ఒక సామాన్య కుటుంబీకుడు ప్రతిరోజు రెండు క్వార్టర్ల చొప్పన తాగితే అతని కుటుంబంపై అదనంగా ఏడాదికి 70వేల రూపాయలు పరోక్షంగా అతడి నుంచి ప్రభుత్వం దొడ్డిదారిన లాగేసుకుంటోంది. ఇదిగాక పెంచిన విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటిపన్ను, చెత్తపన్ను, ఒటిఎస్ వంటివాటితోపాటు కొన్ని వృత్తులవారు ప్రత్యేకించి జె-ట్యాక్స్ (జగన్ రెడ్డి ట్యాక్స్) కూడా చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవాలను మరుగునపెట్టి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసుకుంటూ ఎంతోకాలం ప్రజలను మోసగించలేమన్న విషయాన్ని వైసిపి పెద్దలు గుర్తిస్తే మంచిది. గత మూడేళ్లలో వైసిపి ప్రభుత్వం సంక్షేమం పేరుతో ఖర్చుచేసిన దానికంటే వారు దోచుకున్నదే ఎక్కువ. చైతన్యవంతులైన రాష్ట్రప్రజలు జగన్ అండ్ కో మోసాన్ని ఇప్పటికే గుర్తించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జగన్ రెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు జనం సిద్ధంగా ఉన్నారు.

## చిన్నారుల చేతిలో గంజాయి ఆందోళన కలిగించింది!

### టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

అమరావతి:విజయవాడలో పదమూడేళ్ల పసిపిల్లల చేతికి గంజాయి ఘటన ఆందోళన కలిగించింది... బాలికలు విజయవాడలో గంజాయి తాగడం నివ్వెర పరిచిందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. పత్రికల్లో ప్రచురితమైన ఈ వార్త నన్ను ఎంతో ఆందోళనకు, ఆవేదనకు గురి చేసింది. స్కూలు పిల్లల వరకు గంజాయి వచ్చేసిం దంటే... పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థం అవుతుంది. తీవ్రమైన ఈ అంశంపై ప్రభుత్వ వ్యవస్థ లు అత్యంత సీరియస్‌గా దృష్టిపెట్టాలి. సమూలంగా గంజాయిని అరికట్టేలా సత్వర చర్యలు తీసుకోవాలి. రాజకీయ వేధింపులకు పోలీసులను వాడడంలో మునిగిపోయిన ప్రభుత్వం... యువత, విద్యార్థుల జీవితాలను గాలికి వదిలెయ్యడం క్షమించరాని నేరం. కొత్త సమస్యలు, సవాళ్ల నేపథ్యంలో తల్లిదండ్రులు కూడా నిత్యం అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి కనిపిస్తోందని చంద్రబాబునాయుడు తెలిపారు.



## హైకోర్టు జడ్జిని దర్శనానికి అనుమతించని కలెక్టర్

### ఢిల్లీరావుపై హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు ఫిర్యాదు

విజయవాడ: హైకోర్టు జడ్జిని కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు కలెక్టర్ ఢిల్లీరావు అనుమతి నిరాకరించారు. ఇంద్రకీలాద్రిపై మూలానక్షత్రం రోజు హైకోర్టు జడ్జి దర్శనానికి వస్తున్నారని ఈవోకు ముందే సమాచారం ఇచ్చామని జడ్జి వ్యక్తిగత సిబ్బంది తెలిపారు. అయితే ఘాట్ రోడ్డు దగ్గరే జడ్జి వాహనాన్ని నిలిపివేయడంతో జిల్లా అధికారులకు న్యాయమూర్తి వ్యక్తిగత సిబ్బంది ఫోన్ చేశారు. అయితే తమకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారంటూ కలెక్టర్ ఢిల్లీరావుపై రిజిస్ట్రార్ జనరల్‌కు న్యాయమూర్తి వ్యక్తిగత సిబ్బంది ఫిర్యాదు చేశారు.

# స్థానిక సంస్థల గొంతునొక్కడమే అభివృద్ధి వికేంద్రీకరణా?

- సర్పంచ్‌లను ఉత్సవిగ్రహాల్లా మార్చిన జగన్ రెడ్డి
- రూ.8548 కోట్ల స్థానిక సంస్థల నిధులు కొల్లగొట్టిన ఘనుడు
- కేంద్ర నిబంధనలకు తూట్లు పొడిచిన నిన్ను ప్రజలే గద్దె దించుతారు
- టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు

అమరావతి, అక్టోబరు 3(చైతన్యరథం): స్థానిక సంస్థలకు వచ్చిన కేంద్రం నిధులను స్వాహా చేసి, పల్లెల అభివృద్ధికి అడ్డుపడటమే అభివృద్ధి వికేంద్రీ కరణ అని జగన్‌రెడ్డి వక్రభాష్యాలు చెబుతున్నారని టీడీపీ రాష్ట్రప్రధానకార్యదర్శి బత్యాల చెంగల్రాయుడు మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా...స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ గ్రామసర్పంచ్‌లను ఉత్సవిగ్రహాలుగా జగన్‌రెడ్డి మార్చారు. పల్లెలను అభివృద్ధికి దూరంగా, అనారోగ్యానికి ఆలవాలంగా మార్చారు. ఇటువంటి వ్యక్తి అభివృద్ధి వికేంద్రీకరణ గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది.

**రూ.8,548 కోట్లు స్వాహా**

14, 15వ ఆర్థికసంఘం గ్రామాల అభివృద్ధికోసం విడుదల చేసిన రూ.8548.29 కోట్ల నిధుల్ని జగన్‌రెడ్డి ప్రభుత్వం దిగమింగింది. ఒకవైపు పల్లెల రూపురేఖలు మార్చడానికి కేటాయించిన నిధుల్ని స్వాహా



చేసిన జగన్మోహన్‌రెడ్డి సర్కారు, మరోపక్క అభివృద్ధి వికేంద్రీకరణ రాగం ఆలపిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోంది. రాష్ట్రప్రభుత్వం పల్లెలను గాలికొది లేసి గ్రామ ప్రథమపౌరులైన సర్పంచ్‌లను గతిలేనివాళ్లగా మార్చి, వారిని ఉత్సవిగ్రహాలను చేసింది. పంచాయతీల్లో బ్లీచింగ్ చల్లడానికి కూడా డబ్బుల్లేదు. పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వలేని దుస్థితిలో 12,918 గ్రామ పంచాయతీలున్నాయి.

**మహాత్ముడు కలలుకన్న గ్రామీణ స్వరాజ్యానికి తూట్లు**

జగన్మోహన్‌రెడ్డి తన దోపిడీవిధానంతో మహాత్మ గాంధీ కలలుగన్న గ్రామీణ స్వరాజ్యానికి తూట్లుపొడుస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. గాంధీ జయంతినాడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు అందరూ గాంధీ విగ్రహాల ముందు నిరసన వ్యక్తంచేసి, బాపూజీ ప్రతిమలకు వినతి పత్రాలివ్వాల్సి రావడం దురదృష్టకరం.

**5 శాతం సర్పంచ్‌లు కూడా వైసీపీకి అనుకూలంగా లేరు**

సర్పంచ్ స్థానాలు,ఎంపీటీసీ, జడ్పీటీసీలు తమపై, తమ ప్రభుత్వంపై ఉన్న అభిమానంతో వైసీపీకి ఏకగ్రీవమయ్యాయని చెప్పుకున్నవారంతా, ఇప్పుడు జరుగుతున్నవాటిని చూసి నిజంగా సిగ్గుపడాలి.వైసీపీపై, జగన్మోహన్‌రెడ్డిపై అభిమానంతో ఏకగ్రీవమైన పంచాయతీల్లో ఇప్పుడు గానీ సీక్రెట్ బ్యాలెట్ నిర్వహిస్తే 5శాతం పంచాయతీలు కూడా వారికి రావని ఘంటా పథంగా చెప్పగలం.పంచాయతీ నిధులు మింగిన నిన్ను పల్లె ప్రజలే గద్దెదించి తగిన గుణపాఠం చెబుతారు.

**కేంద్ర నిబంధనలకు నీళ్లొదిలిన జగన్ రెడ్డి**

కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్ని మూడు రోజుల్లోగా స్థానికపంచాయతీలకు జమచేయాలనే నిబంధనలకు జగన్ ప్రభుత్వం నీళ్లొదిలింది. ఉపాధి పని కూలీలకు వారంలో కూలీ డబ్బులివ్వాల్సి ఉండగా, 6 నెలలైనా ఇవ్వని దుస్థితి. జగన్ ప్రభుత్వం రూ.8548.29కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ నిధుల్ని స్వాహాచేసింది. పల్లెల్లో ఉపాధిహామీ పథకం కింద పనికోసం దరఖాస్తుచేసుకున్న కూలీలకు వారం రోజులలోపల పనికల్పించాలనే నిబంధననుఏపీ ప్రభు త్వం తుంగలోతొక్కింది. దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా మోక్షం లభించడంలేదు. ప్రభుత్వ, వ్యవస్థల నిర్లక్ష్యంతో నిర్దేశితవ్యవధిలోగా పనికల్పించక పోతే, దరఖాస్తుదారుడికి కూలీ సొమ్ముతోపాటు పరిహారంగా ఇవ్వాల్సిన సొమ్మునికూడా ఈప్రభుత్వం ఇవ్వడంలేదు. ప్రతి గ్రామంలో బడి, ఆస్పత్రి, మంచి నీరు, రవాణా వంటి మౌలిక వసతులు ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందనే వాస్తవం జగన్ ప్రభుత్వానికితెలియదా?లేక కావాలనే ధనదాహంతో పల్లెలను గాలికొదిలేసిందా?ఈ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామపంచాయతీలకు కేటాయించాల్సిన నిధుల్నితక్షణమే విడుదల చేయాలి.

**పల్లెల అభివృద్ధి నిధులూ జగన్ జేబులోకే**

పల్లెల అభివృద్ధి కోసం తనవాటాగా ఇవ్వాల్సిన సొమ్మును జగన్ ప్రభుత్వం ఇవ్వకుండా, కేంద్ర ప్రభుత్వమిచ్చిన నిధులను కూడా తనజేబులో వేసుకోవడం దుర్మార్గం. గ్రామస్వరాజ్యం అంటే ముందుగా పల్లెలు అన్ని వసతులతో అభివృద్ధి చెందడమనే వాస్తవాన్ని వైసీపీ ప్రభుత్వం ఇప్పటికైనాగ్రహిస్తే మంచిదని సూచిస్తున్నాం. గ్రామ స్వరాజ్యమే దేశస్వరాజ్యానికి నాంది పలు కుతుందనే వాస్తవాన్ని, పల్లెల అభివృద్ధే అసలు సిసలైన అభివృద్ధి వికేంద్రీకరణఅనే నగ్నసత్యాన్ని ప్రభుత్వం, మంత్రులు గ్రహించాలని చెంగల్రాయుడు హితవు పలికారు.

# ఏపీ సిఐడి పోలీసులా... లేక వైసిపి బానిసలా!!

## టిడిపి నేతలు కనకాచారి, గురుమూర్తి ఆగ్రహం

విజయవాడ: కొంతమంది సిఐడి పోలీసులు జగన్ రెడ్డి బానిసల మాదిరిగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకాచారి, రాష్ట్ర నరేగా ఫిర్యాదుల విభాగం సభ్యులు వీరంకి వెంకట గురుమూర్తి ఆగ్రహం వ్యక్తంచేశారు. విజయవాడ జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... చింతకాయల విజయ్ ఇంటిపై ఏపీ సీఐడీ పోలీసులు హైదరాబాద్‌?లో దౌర్జన్యం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించాల్సిన సీఐడీ



పోలీసులు వైసీపీ గూండాల్లా తెలుగుదేశం పార్టీ నేతలపై దౌర్జన్యాలు చేయడం దుర్మార్గమని అన్నారు.

సీఐడీ పోలీ సులు సెలవు దినం వస్తే టీడీపీ నేతలే లక్ష్యంగా చేసు కొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండి పడ్డారు. సీఐడీ పోలీసులు గుండెమీద చేయి వేసుకొని ఆత్మపరిశీలన చేసుకోవాలని అన్నారు. పోలీసులు ప్రజలు పన్నులు కడుతుంటే జీతాలు తీసుకుంటున్నా రన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. వైసీపీ నేతలు సీఐడీ పోలీసులకు జీతాలు ఇవ్వడం లేదని కనకా చారి, గురుమూర్తి పేర్కొన్నారు.

# రేషన్ బియ్యంతో ప్రజలు పండుగెలా చేసుకుంటారు?

- రూ.7వేల కోట్ల విలువైన రేషన్ బియ్యం విదేశాలకు తరలింపు
- రాజధాని రైతుల్ని అవమానిస్తున్న బొత్స, తమ్మినేని
- విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపలేనివారు 3 రాజధానులు నిర్మిస్తారా?
- మాజీ శాసనసభ్యులు జలీల్ ఖాన్



అమరావతి, అక్టోబరు 3(చైతన్యరథం): తూతూ మంత్రంగా పంపిణీ చేసిన రేషన్ బియ్యంతో ప్రజలు పండుగెలా చేసుకుంటారని టీడీపీ నేత, మాజీ శాసన సభ్యులు జలీల్‌ఖాన్ జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిం చారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన మాటలు యథాతథంగా... పండుగనాడు ప్రజల్ని పస్తులుంచి, వారి జీవితాల్లో చీకట్లు నింపి పండుగ ఆనందాన్ని జగన్‌రెడ్డి వారికి దూరంచేస్తున్నాడు. రేషన్ బియ్యాన్ని తూతూమంత్రంగా పంపిణీ చేయిస్తూ ఈ మూడున్న రేళ్లలో రూ.7 వేల కోట్ల విలువైన పేదల బియ్యాన్ని అక్రమంగా విదేశాలకు తరలించాడు. పాదయాత్రలో వచ్చి అబద్ధాలాడి, బుగ్గలు నిమిరి, తలపై చేతులు పెట్టి, ప్రజల్ని మోసగించి అధికారంలోకి వచ్చిన జగ న్‌రెడ్డి రాష్ట్రాన్ని గుండుసున్నాచేశాడు.వైసీపీ మేనిఫెస్టో లో 95శాతం హామీలు నెరవేర్చానంటున్న జగన్, తన వ్యాఖ్యలకు కట్టుబడి హామీల అమలుపై వాస్తవాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయగలడా? పథకాలు, అభివృద్ధికి, ఆఖరికి జీతాలకు కూడా నిధులులేవని మంత్రులు అంటుంటే, నిధుల సమస్య లేదని చెబు తున్న ముఖ్యమంత్రి, డబ్బులు ఎక్కడున్నా యో సమా ధానం చెప్పాలి. ఎవరికీ తెలియకుండా జగన్మోహన్ రెడ్డి డబ్బు ఇడుపులపాయలో దాస్తున్నాడా?

## గడపగడపకు వెళ్లేవారిపై ప్రజలు ఉమ్మేస్తున్నారు

గడపగడపకు వెళ్తున్నవారిపై ప్రజలు ఉమ్మేస్తున్నా రు. జనం దెబ్బకు భయపడే కొందరు వైసీపీ ఎమ్మె ల్యేలు, మంత్రులు ఆ కార్యక్రమాన్ని కూడా వాయిదా వేసుకుంటున్నారు. తన తండ్రికి, తన కుటుంబానికి రాజకీయ ఓనమాలు నేర్పిన కాంగ్రెస్ పార్టీకే జగన్ రెడ్డి వెన్నుపోటు పొడిచాడనే వాస్తవాన్ని వైసీపీ నేతలు గ్రహిస్తే మంచిది. రాజకీయాల్లో అసలైన వెన్నుపోటు దారుడెవరంటే ముందుగా గుర్తొచ్చేది జగన్‌రెడ్డే. రేష న్ పంపిణీ పేరుతో ఉత్తబియ్యం ఇస్తే ప్రజలు సంతో షంగా పండుగ చేసుకోగలరా? చంద్రబాబునాయుడు పండుగలవేళ 10రకాల సరుకులతో కూడిన కిట్లు ప్రజలకు ఉచితంగా అందించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కోటి 47లక్షల రేషన్ కార్డులుంటే, జగన్ వాటిని కోటి 44 లక్షలకు తగ్గించాడు. వైసీపీ ఎమ్మెల్యే లు, మంత్రుల పనితీరు బాగోలేదంటున్న ముఖ్యమం త్రి తీరుచూస్తే చెప్పేవాడికి, వినేవాడికి బుద్ధిలేదన్న ట్లుంది. బంధువైన బాలినేని శ్రీనివాసరెడ్డి పనితీరే బాగోలేదంటున్న జగన్, ఇక ఇతరుల్ని ఏంచేస్తాడో చెప్పాల్సిన పనిలేదు.

## జగన్ రెడ్డికి పడినన్ని మొట్టికాయలు ఏ ముఖ్యమంత్రికైనా పడ్డాయా?

కోర్టుల ద్వారా జగన్ రెడ్డికి పడినన్ని చీవాట్లు, మొట్టికాయలు దేశంలో ఏ ముఖ్యమంత్రికైనా పడ్డాయా? జగన్మోహన్ రెడ్డి స్థానంలో మరొకరుంటే సిగ్గుతో ఉరివేసుకునేవారు. నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు ఆగ్రహావేశాలతో ముఖ్యమంత్రి డౌన్ డౌన్, ఈవో డౌన్ డౌన్ అంటూ చేసిన నినాదాలు, ఈ ప్రభుత్వం చేసిన దసరా ఉత్సవాల నిర్వహణకు అద్దం పట్టాయనే చెప్పాలి. 3 పంటలు పండే భూముల్ని రాజధానికి త్యాగం చేసిన వారిని అవమానించి, ఆనందిస్తున్న వారికి సిగ్గుందా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అమరావతి రాజధానిగా ఉండటాన్ని స్వాగతించినవారు, ఇప్పుడెందుకింత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారు? అన్నంపెట్టే 33వేల ఎకరాల భూముల్ని ఉచితంగా ఇచ్చారని చెబితే స్వయంగా ప్రధానమంత్రే ఆశ్చర్యపోయారు. పెయిడ్ ఆర్టిస్టులంటూ రాజధాని రైతుల్ని తూలనాడుతున్న బొత్స సత్యనారాయణ, తమ్మినేని సీతారామ్ ఇన్నేళ్లలో వారికున్న రాజకీయ అనుభవంతో ఉత్తరాంధ్రకు ఏంచేశారు? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపలేని వారు మూడు రాజధానులు నిర్మిస్తారా? వారిద్దరేకాదు, ఇతర మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు అసలు బుద్ధుండే మాట్లాడుతున్నారా? రైతుల్ని అవమానించినవారికి ఎప్పటికైనా అన్నదాతల ఉసురు తగలక తప్పదు.

## చంద్రబాబు రాష్ట్రాన్ని ఎంత అభివద్ధి చేశారో ప్రజలకు తెలుసు

తెలంగాణ మంత్రి హరీశ్‌రావు ఏమన్నారో తెలియ దంలేదా? చంద్రశేఖర్‌రావు, తెలంగాణ వారితో పెట్టుకుంటే ఏమవుతుందో వైసీపీ వారికి బాగా తెలుసు. చంద్రబాబు చేసిందేమిటో, ఉమ్మడి రాష్ట్రా న్ని, విభజనానంతర రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు బాగా తెలుసు.

జగన్‌రెడ్డి, మంత్రుల్లాగా మట్టి, నీరు, ఇసుక, భూములు, ఖనిజసంపద అమ్ము కోలేదు. చంద్రబాబు నాయుడుకి ముఖ్యమంత్రి పదవి కొత్తేమీ కాదు, ఆయన ఆలోచన ప్రజల గురించి, రాష్ట్రం గురించేనని తెలుసుకోండి. అలాంటి వ్యక్తిని విమర్శించే స్థాయి ఈ ప్రభుత్వానికి లేదు. ఈ ముఖ్య మంత్రి, మంత్రులు ఇప్పుడు అనుభవిస్తున్నది అంతా ఆయన ఆలోచనలు, అభివృద్ధి ఫలితమే. మహోను భావుడైన ఎన్టీఆర్ పేరు ఒక జిల్లాకు పెడితే అదేమైనా గొప్ప విషయమా? అని జలీల్ ఖాన్ ప్రశ్నించారు.

# గోడలు దూకడం, ఇళ్లలోకి చొరబడటం... ఇదేనా సీబీఐ పని

- ఇతర రాష్ట్రాలలో కూడా నవ్వులపాలవ్వాలను కుంటున్నారా?
- డీజీపీకి లేఖ రాసిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

అమరావతి, అక్టోబరు 3(చైతన్యరథం): గోడలు దూకడం, ఇళ్లలోకి చొరబడటం... ఇదేనా సీబీఐ పని తీరు అని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ప్రశ్నించారు. అమాయకులను చట్ట వ్యతిరేకంగా కస్టడీలోకి తీసుకుని చిత్రహింసలకు గురిచేయడం వారికి నిత్యకృత్యమైందని ఆయన సోమ వారం డీజీపీకి లేఖ రాశారు. టీడీపీ నేత చింతకా యల విజయ్ వ్యవహారంలో సీఐడీ పోలీసుల తీరును ఆయన తప్పుబట్టారు. ఎన్ని విమర్శలు వస్తున్నా వారి పనితీరులో మాత్రం మార్పు రావడం లేదని తెలిపా రు. ఏపీ సీఐడీ పోలీసులు డీకే బసు వర్సెస్ స్టేట్ ఆఫ్ వెస్ట్ బెంగాల్, అర్నేష్ కుమార్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ వంటి కేసులలో భారత సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉల్లంఘించినట్లు వివరించారు. సీఐడీ పోలీసులు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల ను ఉల్లంఘిస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు. సీఐడీ పోలీసులు హైదరాబాద్‌లోని చింతకాయల విజయ్ ఇంటిలో ప్రవర్తించిన తీరు తీవ్ర అభ్యంతరకరమ న్నారు. అది మానవహక్కుల ఉల్లంఘనేనని తెలిపారు.

## నవ్వులపాలవ్వాలనుకుంటున్నారా?

ఏపీ సీఐడీ పోలీసులు రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాల్లో కూడా నవ్వులపాలవ్వాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. సీఐడీ పోలీసులు బ్యాడ్జీలు ఎందు కు ధరించలేదని అండిగారు.ఐదేళ్ల పిల్లవాడిని ప్రశ్నిం చాల్సిన అవసరం ఏమిటి? సివిల్ దుస్తుల్లో వెళ్లి ఏం



నిరూపించాలనుకున్నారు అని ప్రశ్నించారు. నిజంగా 41ఏ నోటీసు ఇవ్వడానికి వెళితే షెల్ఫ్ లు, కబోర్డులు తెరవాల్సిన అవసరం ఏమిటని అడిగారు. విజయ్ డ్రైవర్ చంద్రను కొట్టాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిం చారు. సీఐడీ పోలీసులను సక్రమమైన మార్గంలో పెట్టని పక్షంలో ఏపీ సీఐడీ దేశవ్యాప్తంగా నవ్వుల పాలయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రాథమిక హక్కులు, సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించి విజయ్ డ్రైవర్‌పై దాడి చేసిన అధికారులపై చర్య తీసుకోవాలని వర్ల రామయ్య డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

# ధర్మవరంలో 80కోట్ల భూమిని కాజేసేందుకు వైసిపి కుట్ర

## 400కుటుంబాలను నిరాశ్రయులను చేసే యత్నం ◆ ఒక్క ఇటుక పీకినా వైసిపి పెద్దల పతనం తప్పదు!

## బాధితుల తరపున నాడు పరిటాల రవి... నేడు శ్రీరామ్ ◆ ఎమ్మెల్యే కేతిరెడ్డికి యువనేత హెచ్చరిక






ధర్మవరం: సుమారు ఏడు దశాబ్దాలుగా 400 కుటుంబాలు అక్కడ నివాసముంటున్నాయి... ఎందరో పేదలు కాయకష్టం చేసుకొని జీవిస్తున్నారు. కొందరు అప్పొసొప్పో చేసి ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారు. ధర్మవరం ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న 80 కోట్ల రూపాయల విలువచేసే పేదల స్థలాన్ని కొట్టేసేందుకు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో కొందరు వైసిపి బినామీలు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అక్కడకు చేరుకుని బాధితుల గోడు విన్నారు. పేదలకు చెందిన ఈ స్థలాన్ని ఆక్రమిస్తే చూస్తూ ఊరుకునేది లేదని వైసిపి నేతలకు వార్నింగ్ ఇచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న సర్వే నెంబర్ 528/1:2లో ఉన్న భూమి విషయంపై తీవ్ర వివాదం ఏర్పడింది. ఇక్కడ సుమారు 5.8ఎకరాల భూమిలో చాలా ఏళ్ల క్రితం పేదలు ఇళ్లు నిర్మించుకున్నారు. ఇన్నేళ్లుగా ఈ స్థలం మాది అన్న వారు లేరు. కానీ దాదాపు 70ఏళ్ల తరువాత ఈ స్థలాన్ని మేము కొన్నాం ఖాళీ చేయాలంటూ కొందరు వైసిపికి చెందిన వ్యక్తులు అక్కడకు వచ్చి బెదిరింపులకు దిగారు. మీరు ఇళ్లు ఖాళీ చేసిపోతారా.. లేక సెంట్ కు 18లక్షలు ఇస్తారా అంటూ తరచూ పేదలను వేధిస్తూ బెదిరిస్తున్నారు. ఇక్కడ సుమారు 400 కుటుంబాలు జీవిస్తున్నాయి. దీనిపై ఇప్పటికే బాధితులు కోర్టుకు కూడా వెళ్లారు. అయితే ఎలాగోలా అక్కడ ఉన్న పేదలను తరిమేసి 80కోట్ల వరకు విలువ చేసే ఆస్తిని కాజేసేందుకు వైసిపి నాయకులు ఒత్తిడి చేస్తున్నారు. ఇందులో భాగంగా కొన్ని ఇళ్లకు విద్యుత్, వాటర్ కనెక్షన్ కూడా తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న ధర్మవరం టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ బాధితులను కలిశారు.

ప్రస్తుతం నివాసముంటున్న స్థలాన్ని పరిశీలించారు. వారివద్ద ఉన్న డాక్యుమెంట్లను కూడా పరిశీలించారు. భయపడొద్దు... అండగా ఉంటానని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ పట్టణం నడిబొడ్డున ఉన్న కోట్ల రూపాయల స్థలాన్ని కాజేసేందుకు వైసీపీ బ్రోకర్లు, రౌడీలు తెరపైకి వచ్చారన్నారు. వారు ఎవరి బ్రోకర్లో, ఎవరి చెబితే వచ్చారో అందరికీ తెలుసున్నారు. రెండు తరాల నుంచి నివాసం ఉంటున్న స్థలం తమదని వైసిపి నేతలు చెబితే ఉన్నఫలంగా వారు ఖాళీచేసి వెళ్లిపోవాలా అని ప్రశ్నించారు. అసలు ఇది కోర్టులో ఉండగానే.. విద్యుత్, వాటర్ కనెక్షన్ ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. అధికారులు ఉండేది ప్రజలకు సేవ చేయడానికి కానీ.. బ్రోకర్లు, వైసిపి రౌడీలు చెప్పినట్టు వినడానికి కాదన్నారు. ఈ స్థలం మీద ఎవరికీ హక్కు లేదు.. దీని కోసం అవసరమైతే ఎంత వరకైనా పోరాడుతానంటూ భరోసా ఇచ్చారు. ఇక్కడ ఒక్క ఇటుక పీకినా వైసిపి నేతలు మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆక్రమణలదారులకు కొమ్ము కాస్తే పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ స్థలం విషయంలో గతంలో తండ్రి పరిటాల రవి బాధితులకు అండగా ఉన్నారని.. ఇప్పుడు తాను కూడా వారికి అండగా ఉంటానని స్పష్టం చేశారు. ధర్మవరంలో టీడీపీ ఉన్నంత వరకు ఈ స్థలాన్ని ముట్టుకోనీయబోమని శ్రీరామ్ స్పష్టంచేశారు.

### శివయ్య ఇబ్బంది ఏమిటో తెలుసుకోవాల్సింది!

తాడిమర్రి మండలం ఎం.అగ్రహారంలో గడపగడప కార్యక్రమానికి వెళ్లిన ఎమ్మెల్యేతో నాకు మీ పథకాలు వద్దంటూ శివయ్య చెప్పిన సంఘటన మీద పరిటాల శ్రీరామ్ స్పందించారు. ఆయనకు ఎంత బాధ ఉంటే అలా అని ఉంటారని అన్నారు. ఆయన సమస్య ఏంటో ఎమ్మెల్యే తెలుసుకోవాలన్నారు. స్థానికంగా ఇబ్బందులకు గురి చేసి ఉంటేనే ఆయన ఇలా మాట్లాడి ఉంటారన్నారు. పథకాలు ఇచ్చామంటున్న వైసీపీ నాయకులు అవి వారి జేబుల్లోంచి ఇవ్వలేదనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. శివయ్య చాలా మర్యాదగా సున్నితంగా తిరస్కరించారని.. రానున్న రోజుల్లో ప్రజలనుంచి ఇలాంటి వ్యతిరేకత తీవ్ర స్థాయిలో చూస్తారని శ్రీరామ్ పేర్కొన్నారు.





జాతీయం

NATIONAL NEWS

## 'భారత్ జోడోయాత్ర'లో పాల్గొనేందుకు
# కర్ణాటక వచ్చిన సోనియా

బెంగళూరు: కాంగ్రెస్ పార్టీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 'భారత్ జోడో యాత్ర'లో పాల్గొనేందుకు ఆ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియా గాంధీ సోమవారం కర్ణాటక చేరుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు డీకే శివకుమార్, పార్టీ నేతలు పలువురు మైసూర్ ఎయిర్‌పోర్ట్‌లో ఆమెకు స్వాగతం పలికారు. ఈ యాత్ర సాగే ప్రాంతంలో బీజేపీ పాలిత తొలి రాష్ట్రం కర్ణాటక. దసరాకు యాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించారు. ఆ తర్వాత గురువారం తిరిగి కొనసాగే 'భారత్ జోడో యాత్ర'లో సోనియా గాంధీ పాల్గొంటారు.

కాగా, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సోనియా గాంధీ గత కొన్నేళ్లుగా ఎలాంటి ఎన్నికల ప్రచారంలో గానీ, బహిరంగ కార్యక్రమాల్లో గానీ పాల్గొనలేదు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దేశ ప్రజలను ఏకం చేయాలన్న దృఢ సంకల్పంతో రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ యాత్రలో పాల్గొనేందుకు సోనియా గాంధీ ఇక్కడకు వచ్చారు.

# పుదుచ్చేరిలో ఆరో రోజు విద్యుత్ ఉద్యోగుల సమ్మె



- పుదుచ్చేరిలో అలముకున్న చీకట్లు
- 500 మంది ఉద్యోగుల అరెస్ట్
- ఎస్మా ప్రయోగిస్తామని ప్రభుత్వం హెచ్చరిక

చెన్నై: విద్యుత్ శాఖను ప్రైవేటుపరం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పుదుచ్చేరిలో విద్యుత్ ఉద్యోగుల సమ్మె ఆరు రోజులుగా కొనసాగుతోంది. పుదుచ్చేరి మొత్తం చీకట్లు అలముకున్నాయి. అనేక ప్రభుత్వ కార్యాలయాలు అంధకారంలో ఉన్నాయి. సమ్మెలో పాల్గొంటున్న 500మంది విద్యుత్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 20మందిపై కేసులు నమోదు చేశారు.అరెస్టు చేసిన ఉద్యోగులను బస్సుల్లో పోలీస్ గ్రౌండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గవర్నర్ నివాసం రాజ్‌భవన్‌తో పాటు సామాన్యుల గృహాల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు రోడ్లపైకి వచ్చి ఆందోళనకు దిగారు. కాగా, సమ్మెకు దిగిన ఉద్యోగులపై అత్యవసర సేవల నిర్వహణ చట్టం ఎస్మా ను ప్రయోగిస్తామని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్ రాజన్, రాష్ట్రవిద్యుత్ మంత్రి సౌందర్‌రాజన్ హెచ్చరించారు. అయినా విద్యుత్ ఉద్యోగులు వెనక్కి తగ్గలేదు. విద్యుత్ ఉద్యోగుల ఆందోళన తీవ్రతరం కావడంతో ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్రవ్యాప్తంగా భద్రత కల్పించేందుకు వీలుగా చెన్నై ఆవడిలోని పారా మిలిటరీ బలగాల్లోని స్ట్రైకింగ్ ఫోర్స్‌ను పుదుచ్చేరికి రప్పించారు. వీరు పుదుచ్చేరిలో అడుగుపెట్టగానే కవాతు నిర్వహించారు. విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద పహారా కాస్తున్నారు. విద్యుత్ శాఖ ప్రధాన కార్యాలయంలో ఆందోళనకు దిగిన సిబ్బందిని బలవంతంగా అక్కడ నుంచి తరలించారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన పంజాబ్ సీఎం

చండీగఢ్: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన విశ్వాసపరీక్షలో శనివారం నెగ్గింది. విశ్వాస పరీక్ష కోసం గవర్నర్ అనుమతితో సీఎం మాన్ శాసనసభ ప్రత్యేక సెషన్ నిర్వహించారు. విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగానే, సభలో చర్చించాల్సిన అంశాలను పక్కనపెట్టి ఈ తీర్మానం ప్రవేశపెట్టడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ వాకౌట్ చేసింది. ఆప్ ప్రభుత్వం విశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడం రాజ్యాంగ ఉల్లంఘనగా పేర్కొంటూ బీజేపీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు అశ్విని శర్మ, జంగి లాల్ మహాజన్ ఈ సమావేశాలను బహిష్కరించారు. శాసన సభ సభ్యుల సంఖ్య మొత్తం 117.తీర్మానానికి మద్దతుగా సభలో ఉన్న 93 మంది చేతులు ఎత్తారు. ఒక్కరు కూడా వ్యతిరేకించకపోవడంతో తీర్మానానికి సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లయింది. సెప్టెంబరు 27న శాసన సభలో విశ్వాస తీర్మానాన్ని భగవంత్ మాన్ ప్రవేశ పెట్టారు.

కాగా, ఆప్ ఎమ్మెల్యేలను ధనబలంతో కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తోందని మొదట్నించీ ఆరోపిస్తున్న మాన్ ప్రభుత్వం విశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టడానికి మొగ్గుచూపింది. ఇందుకోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేయాలని గవర్నర్‌ను కోరింది. అయితే, విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలనే సింగిల్ ఎజెండాపై అసెంబ్లీ సమావేశానికి గవర్నర్ తొలుత నిరాకరించారు. అయితే మరికొన్ని ప్రజా సమస్యలను కూడా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావిస్తామని మాన్ సర్కార్ ఆయనకు చెప్పడంతో అసెంబ్లీ సమావేశాలకు గవర్నర్ క్లియరెన్స్ ఇచ్చారు.



విశ్వాస పరీక్షలో నెగ్గిన అనంతరం ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ మీడియాతో మాట్లాడుతూ బీజేపీపై నిప్పులు చెరిగారు. బీజేపీ నేతలు ఇతర రాష్ట్రాల్లో మాదిరి పంజాబ్‌లో కూడా ఆపరేషన్ లోటస్ అమలు చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కానీ, ఇక్కడ ఆ ఆపరేషన్ లోటస్ ఓటమిపాలైందన్నారు. పంజాబ్‌లో ఆప్ సర్కారు ఏర్పడి ఆరు నెలలైనా కాక ముందే కూల్చేందుకు బీజేపీ ప్రయత్నించిందని మండిపడ్డారు.




## రుణభారాన్ని తగ్గించుకునేందుకు
# యుకె క్రెడిబుల్ ప్లాన్



లండన్: రుణ భారాన్ని తగ్గించుకునేందుకు యుకె ఆర్థికమంత్రి ఒక క్రెడిబుల్ ప్లాన్‌ను రూపొందించారు. రుణాన్ని తగ్గించే ప్రణాళికను వచ్చే నెలలో తనమంత్రిత్వశాఖ ఆవిష్కరిస్తుందని బ్రిటన్ ఆర్థిక మంత్రి తెలిపారు. మార్కెట్ గందరగోళానికి దారితీసిన వివాదాస్పద మినీ-బడ్జెట్‌ను సమర్థిస్తూ ప్రభుత్వ రుణాన్ని తగ్గించడానికి "విశ్వసనీయమైన ప్రణాళిక"ను ఆవిష్కరిస్తానని బ్రిటన్ ఆర్థిక మంత్రి క్వాసి క్వార్టెంగ్ హామీ ఇచ్చారు.

గత నెలలో వివాదాస్పదమైన పన్ను తగ్గింపు ప్రణాళికలు, ప్రభుత్వ రుణాలను నాటకీయంగా పెంచుతాయి. చాలా మంది ఊహించిన దానికంటే ఎక్కువ ఆదాయపు పన్ను రేటును రద్దు చేసి బ్యాంకర్ల బోనస్‌లపై పరిమితిని ఎత్తివేశారు. డాలర్‌తో పోలిస్తే పౌండ్ కనిష్ట స్థాయికి పడిపోవడంతో ఇది ఆర్థిక మార్కెట్లలో తక్షణమే కలత చెందడానికి దారితీసింది. క్వార్టెంగ్ తన మంత్రిత్వ శాఖ వచ్చే నెలలో "మధ్యకాలిక ఆర్థిక ప్రణాళిక"ను ఆవిష్కరిస్తుందని చెబుతూ ఇదికొత్త ఆర్థిక నియమాలు, ఖర్చు క్రమశిక్షణకు నిబద్ధతతో పాటు రుణాలను తగ్గించడానికి ఒక మార్గాన్ని నిర్దేశిస్తుందని తెలిపారు. సెప్టెంబరు 23న మినీ-బడ్జెట్ విడుదలైన తర్వాత మార్కెట్ గందరగోళానికి ఓబిఆర్ సూచన లేకపోవడం కూడా ఒక కారణంగా పేర్కొన్నారు.

ఈ గందరగోళం యుకె పెన్షన్ ఫండ్లలో పతనానికి గురవుతుందనే భయాల మధ్య పరిస్థితిని స్థిరీకరించడానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌ను అత్యవసర జోక్యం చేసుకోవలసి వచ్చింది. ప్రతిపక్ష రాజకీయ నాయకులు, స్వతంత్ర విశ్లేషకులు, కొంత మంది టోరీ చట్టసభ సభ్యులు ఈ ప్రణాళికలను ప్రతికూలమైనవిగా దుయ్యబట్టారు.

ఆర్థిక మాంద్యంలో పడిపోతున్న యుకె ఆర్థిక వృద్ధికి తిరిగి యథాతథ స్థితికి తీసుకురావడానికి ప్యాకేజీ తప్పనిసరి అని క్వార్టెంగ్ స్పష్టంచేశారు. గత వారం మేము ప్రకటించిన అన్ని చర్యలు విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం పొందవు. కానీ మాకు వేరే మార్గం లేదు అని ప్రముఖ వార్తాసంస్థ టెలిగ్రాఫ్‌కు తెలిపారు.



## ఉక్రెయిన్‌కు అమెరికా
# మొబైల్ రాకెట్ లాంచర్లు

వాషింగ్టన్ : ఉక్రెయిన్ కు %వి%625 మిలియన్ల ఆర్థిక ప్యాకేజీలో భాగగా మొబైల్ రాకెట్ లాంచర్‌లను పంపాలని అమెరికా నిర్ణయించింది. ఉక్రెయిన్ భూభాగాన్ని రష్యా ఇటీవల ఆక్రమించిన నేపథ్యంలో మంగళవారం నాటికి అమెరికా అధికారికంగా ప్యాకేజి ప్రకటిస్తుందని భావిస్తున్నారు. US $%625 మిలియన్ల సహాయ ప్యాకేజీలో ఉక్రెయిన్‌కు మొబైల్ రాకెట్ లాంచర్‌లను పంపనుంది. రష్యాపై పోరాడేందుకు అమెరికా నాలుగు హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్ లాంచర్లను ఉక్రెయిన్‌కు పంపుతోంది. ఉక్రెయిన్ కోసం బిడెన్ అడ్మినిస్ట్రేషన్ తదుపరి భద్రతా సహాయ ప్యాకేజీలో నాలుగు హై మొబిలిటీ ఆర్టిలరీ రాకెట్ సిస్టమ్ (హిమార్స్) లాంచర్లు, మందుగుండు సామగ్రి, గని-నిరోధక వాహనాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. 625 మిలియన్ డాలర్ల ప్యాకేజీపై రెండు వర్గాలుగా ఉంటుంది.

ఇటీవల ఉక్రేనియన్ భూభాగాన్ని రష్యా స్వాధీనం చేసుకున్న నేపథ్యంలో రెండవ ప్రెసిడెన్షియల్ డ్రాడౌన్ అథారిటీ (PDA) సెప్టెంబరు మధ్యలో మొదటి సహాయ ప్యాకేజీని ప్రకటించింది.

# రష్యా లైన్లలోకి దూసుకెళ్లిన ఉక్రెయిన్ దళాలు



కైవ్: యుద్ధం ప్రారంభమయ్యాక ఉక్రెయిన్ తొలి సారిగా అతిపెద్ద రష్యన్ లైన్ల గుండా దూసుకుపోయింది. అయితే ఈ అంశానికి సంబంధించి కైవ్ నుంచి అధికారిక ధృవీకరణ లేదు. ఉక్రేనియన్ ట్యాంక్ దాడి పరంపర డ్రిప్నో నది పశ్చిమ ఒడ్డున డజన్ల కొద్దీ కిలోమీటర్లు ముందుకు సాగిందని రష్యా వర్గాలు అంగీకరించాయి. తూర్పు భాగంలో ఇటీవలి ఉక్రేనియన్ విజయాలకు పురోగతిని తాజా సంఘటన ప్రతిబింబిస్తోంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి ఉక్రేనియన్ దళాలు దేశంలోని దక్షిణాన తమ అతిపెద్ద పురోగతిని సాధించాయి. సోమవారం డ్నిప్రో నది వెంట ఉక్రెయిన్ దళాలు వేగంగా ముందుకు సాగాయి, వేలాది మంది రష్యన్ దళాలకు సరఫరా మార్గాలను మూసివేసింది.

మాస్కో ఉక్రెయిన్ భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడం, మద్దతు సమీకరణకు ఆదేశించడం, అణు ప్రతీకార చర్యలను బెదిరించడం ద్వారా ఆధిపత్యం కోసం ప్రయత్నించినప్పటికీ, రష్యాకు వ్యతిరేకంగా యుద్ధంలో రూటుమార్చిన ఉక్రెయిన్ తూర్పులో తాజాగా విజయాలకు తాజా పరిణామాలు అద్దంపడుతున్నాయి. సమాచారం ఉద్రిక్తంగా ఉంది, దానిని అలా ఉంచుదాం, అవును నిజంగా ఉక్రెయిన్ దళాలు పురోగతిలో ఉన్నాయి అని ఉక్రెయిన్ ఖేర్సన్ ప్రావిన్స్‌లోని ఆక్రమిత భాగాల్లో రష్యాచే నియమించబడిన నాయకుడు వ్లాదిమిర్ సాల్డో రష్యన్ స్టేట్ టెలివిజన్‌తో అన్నారు. దుద్చానీ 30 కిమీ (20 మైళ్ళు) దక్షిణాన ఉంది. ముందు భాగం పురోగతికి ముందు ఉంది. ఇది యుద్ధం యొక్క అత్యంత వేగవంతమైన పురోగతుల్లో ఒకటి. దక్షిణాన అత్యంత వేగవంతమైనదిగా ఇది సూచిస్తుంది. అయితే ఈ విషయంలో కైవ్ వ్యూహాత్మక మౌనాన్ని పాటిస్తోంది. ఉక్రెయిన్ అంతర్గత మంత్రిత్వ శాఖ సలహాదారు అంటోన్ గెరాష్చెంకో, ఉక్రేనియన్ సైనికులు తమ జెండాతో దేవదూత బంగారు విగ్రహాన్ని కప్పి ఉంచుతున్న ఫోటోను పోస్ట్ చేశారు. ఇది మిఖైలివ్కా గ్రామమని, ఇది మునుపటి కంటే 20 కి.మీ.ల ముందు ఉందని తెలిపారు.

# ఎన్టీఆర్ పేరు మార్పు దుర్మార్గపు ఆలోచన : నెట్టెం రఘురాం




విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 3 : జగన్ రెడ్డి తీరు సొమ్మొకరిది సోకు మరొకరిది అన్నట్టుగా ఉందని, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి ఆయన తండ్రి పేరు పెట్టుకోవడం విడ్డూరంగా ఉందని విజయవాడ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు నెట్టెం రఘురాం పేర్కొన్నారు. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ... సోమవారం గొల్లపూడిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు చేపట్టిన నిరసన దీక్షకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైద్య విద్యకు ప్రత్యేక విశ్వవిద్యాలయం ఉండాలనే సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 1986లో ఈ హెల్త్ యూనివర్సిటీని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ మరణానంతరం ఆయన జ్ఞాపకార్థం 1998లో మా ప్రభుత్వంలో ఈ సంస్థకు ఎన్టీఆర్ పేరు పెట్టారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చడమంటే ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని మంటకలపడమే. జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చాలని వైఎస్ఆర్ తో సహా ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి ఆలోచన చెయ్యలేదు. 36 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయానికి ఇప్పుడు ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం అర్థరహితం. మూడున్నరేళ్లలో కొత్తగా ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేని జగన్ ప్రభుత్వం ఉన్న వాటికే పేర్లు మార్చుతోంది. కూల్చడం, రంగులను వేయడం, పేర్లను మార్చడం తప్ప మూడున్నర ఏళ్లలో ఏమైనా చేశారా. నీకు చేతనైతే కొత్తవి కట్టించి వాటికి మీ నాన్న వైస్సార్ పేరు పెట్టుకో. ఏ హక్కుతో వర్సిటీ పేరు మార్చుతున్నారు.? ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని వైసీపీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, రాష్ట్ర పరిశీలకులు ఎస్టీ సెల్ నాయకులు ఎం దారు నాయక్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మూల్పూరి కళ్యాణి, నందిగామ నియోజకవర్గ పోల్ కోఆర్డినేటర్ కోట వీరబాబు మైలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోకవరంలో టీడీపీ శ్రేణుల పోస్టుకార్డుల ఉద్యమం



గోకవరం (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఏపీలో హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును యథావిధిగా కొనసాగించాలని గోకవరంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఎన్టీఆర్ పేరు మార్పుపై సీఎం జగన్ నిర్ణయం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్రపతి, ప్రధానమంత్రికి పోస్టు కార్డుల ద్వారా ఉద్యమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి పాలూరి బోసు బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ సెక్రెటరీ గునిపే భరత్, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ పోసిన ప్రసాద్, మేడిశెట్టి వీరబాబు, గునిపే భీమరాజు, చీకట్ల రాజు, చింతాటి వెంకన్న, రాపాక వీరబాబు, పులపర్తి సురేఖ, చొడిశెట్టి గోపీనాథ్, పీత శ్రీను, వల్లూరి ప్రసాదు, బొబ్బర్ల వెంకటేష్, వడ్లపాటి పవన్, కొల్లపు చందు, పిన్నిపే అభి, గునిపే బాలచంద్ర, గునిపే కిరణ్, ఇనపాల ప్రసాద్,పెరుమళ్ళ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగించడం కుట్రపూరితం



పలమనేరు: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును కుట్రపూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ మండల అధ్యక్షులు ఆనంద్, ప్రధాన కార్యదర్శి చలపతి ఆధ్వర్యంలో పెద్ద పంజాని మండల కేంద్రంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. వర్సిటీ పేరు మార్చడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. వెంటనే తొలగించిన పేరును నియమిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

● నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ : చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట: ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంపిచర్ల మండలంలోని వి-రెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు దాడులకు, దోపిడీలకు పాల్పడుతున్నారని అన్నారు. సమస్యలను అడిగిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే టీడీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తులకు కనీస ఏర్పాట్లు కూడా చేయలేరా?

● గద్దె రామ్మోహన్‌రావు



విజయవాడ (చైతన్యరథం) అక్టోబర్ 3 : దసరా ఉత్సవాల్లో పాల్గొనేందుకు దేశంలోని అనేక మంది భక్తులు పెద్దఎత్తున విజయవాడ వస్తుంటారని, అటువంటి భవానీ భక్తులకు కనీసం ఏర్పాట్లు కూడా చేయలేని స్థితిలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉందని శాసన సభ్యులు గద్దె రామ్మోహన్‌రావు మండిపడ్డారు. సోమవారం ఉదయం 7వ డివిజన్ ఉడ్‌పేట నెహ్రూనగర్‌లో ఆయన పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయం ఉపాధి నిమిత్తం రజక సోదరుడు గుమ్మడి వెంకటేశ్వరరావుకు రూ. 20 వేలు విలువ చేసే ఇస్త్రీ బండిని అందజేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ... అమ్మవారి దేవాలయానికి వచ్చే ఆదాయం భక్తుల నుంచే వస్తుందని, అటువంటి ఆదాయాన్ని వక్కదోవ పట్టించి దోచుకోవడానికి మాత్రమే పాలకులు చూస్తున్నారన్నారు. భక్తుల నుంచి వచ్చే ఆదాయంలో కొంత మేర ఆ భక్తులకు కనీస ఏర్పాటు చేయడానికి కూడా వైకాపా ప్రభుత్వానికి, అధికారులకు చేతులు రావడం లేదన్నారు. ఆదివారం నాడు మూలా నక్షత్రం సందర్భంగా వచ్చిన భక్తులు ఎన్నడూ లేని విధంగా ఆకలి కేకలతో ఆర్తనాధాలు పెట్టడం జరిగిందని, దానికి కారణం భక్తులకు మంచినీరు, మజ్జిగ, పిల్లలకు పాలు వంటి కనీస సౌకర్యాలు కూడా ప్రభుత్వం చేయకపోవడమేనన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించే వ్యక్తిని బట్టే క్రింద స్థాయి వారి పనితీరు ఉంటుందనడానికి దుర్గమ్మ గుడివద్ద ఆదివారం జరిగిన సంఘటనే నిదర్శనమన్నారు. జగన్ ఏవిధంగా రాష్ట్రంలోని అన్ని వ్యాపారాలు ఆయనే చేస్తూ కోట్లు గడిస్తున్నారో అదే తరహాలో క్రింద స్థాయి నాయకులు కూడా సంపాదన మార్గాలపైనే దృష్టి పెట్టారన్నారు. ఎన్నుకున్న ప్రజలకు మంచి చేయాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే చిత్తశుద్ధి ముఖ్యమంత్రి జగన్ కు లోపించిందన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో దసరా ఉత్సవాలు, మేరిమాత ఉత్సవాలు, పుష్కరాలు, ముస్లీం సోదరుల నమాజ్ కార్యక్రమాలకు సౌకర్యాలు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బంది లేకుండా చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్‌రావు గుర్తు చేశారు.

**అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదానం**

నెహ్రూనగర్ ఎన్టీఆర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మొబైల్ క్యాంటీన్ ద్వారా గద్దె రామమోహన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అన్న క్యాంటీన్ల మూసివేతకు నిరసనగా తాము ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి తాతినేని గాంధీబాబు ఆర్థిక సహాయ అందజేశారు.

# ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తారా?

● అవనిగడ్డలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 3: అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క మెడికల్ కాలేజీని కూడా నిర్మించలేని వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఎన్టీఆర్ పేరు తీసేసి వైఎస్సార్ పేరు ఎలా పెడుతుందని మచిలీపట్నం మాజీ ఎంపీ కొనకొళ్ళ నారాయణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అవనిగడ్డలో టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ... ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చడం ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మాభిమానాన్ని దెబ్బతీయడమేనని అన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన సాగుతున్నదని, పోలీసులను అడ్డంపెట్టుకుని విపక్షాలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల దృష్టిని మళ్లించేందుకే మూడు రాజధానుల డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు మార్పుపై పీలేరులో భారీ రిలేనిరాహార దీక్ష




పీలేరు (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుపై రాష్ట్రంలో టీడీపీ నేతలు వివిధ రూపాల్లో నిరసనలు కొనసాగిస్తున్నారు. పీలేరులో టీడీపీ సీనియర్ నేత నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఐదు వేల మందితో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... తెలుగు ప్రజలు గర్వించదగ్గ వ్యక్తి ఎన్టీఆర్ అని, వైద్యపరంగా ఎంతోమంది నాయకులకు ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ అరాచక పాలన కొనసాగిస్తున్నారని ఆక్షేపించారు. టీడీపీపై ఎదురుదాడిగా వర్సిటీ పేరు మార్చారని, రాష్ట్రంలో అశాంతి సృష్టించేందుకు ఇలాంటి చర్యలు చేపడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు పెట్టే వరకు పోరాటం

● పలాసలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష



పలాస (చైతన్యరథం) అక్టోబర్ 3 : నందమూరి తారకరామారావు వైద్య విశ్వవిద్యాలయ పేరును కుట్రపూరితంగా తొలగించి ముఖ్యమంత్రి జగన్ తన తండ్రి పేరును చేర్చడంపై పలాస నియోజకవర్గంలోని పలాస మండల టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మొదటిగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తుగ్లక్ ముఖ్యమంత్రి అర్ధరాత్రి క్యాబినెట్ మీటింగ్ ద్వారా అసెంబ్లీలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును అక్రమంగా మారుస్తూ తన తండ్రి పేరు పెట్టు కోవడంపై టిడిపి అధినేత నారా చంద్రబాబు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల కేంద్రాల్లో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నామని యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును పెట్టే వరకు సుదీర్ఘ పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరును ప్రజల గుండెల్లో నుంచి తొలగించలేరు

● బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో రిలేనిరాహార దీక్ష



నరసన్నపేట (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఎన్టీఆర్ పేరు వర్సిటీకి తొలగించడాన్ని నిరసిస్తూ సోమవారం నియోజకవర్గంలోని పోలాకి మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బగ్గు రమణమూర్తి సంఘీభావం తెలిపారు. అనంతరం ఎన్టీఆర్, యర్రంనాయుడు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ పేరు మార్చుతూ జగన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వం వెంటనే వర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు పోరాటం చేసి తీరాతామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్సిటీ పేరు కొనసాగిస్తూ కనిగిరిలో రిలే నిరాహార దీక్ష



కనిగిరి (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఎన్టీఆర్ వర్సిటీ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కనిగిరి నియోజకవర్గం, పామూరు మండల టీడీపీ శ్రేణులు 4వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వర్సిటీ పేరు మార్పు నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్, రాష్ట్రపతి, ప్రధానికి పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేతగాక ప్రాంతాలు, వ్యక్తుల మధ్య చిచ్చు పెడుతున్న జగన్‌రెడ్డి

● కోడుమూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



కోడుమూరు (చైతన్యరథం) అక్టోబర్ 3 : వైద్య విశ్వవిద్యాలయం పేరును కుట్ర పూరితంగా తొలగించడాన్ని నిరసిస్తూ కోడుమూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఆకేపోగు ప్రభాకర్ ఆధ్వర్యంలో కోడుమూరులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆ దీక్షకు కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డిలు హాజరై సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ... జగన్‌రెడ్డికి అభివృద్ధి చేయడం చేతగాక, రాష్ట్రాన్ని అన్నివిధాలుగా సర్వనాశనం చేస్తున్నాడుని మండిపడ్డారు. వ్యక్తులు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడమే లక్ష్యంగా జగన్ పాలన సాగుతోందని, వైసీపీ ప్రభుత్వ అరాచాక పాలనపై ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలన్నారు. ఎన్టీఆర్ పేరు కొనసాగించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కోట్ల కవితా రెడ్డి (కోడుమూరు), బుర్రా వెంకటేశ్వర్లు (కర్నూలు), రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి సి.బి.ల.త, కొడుమూరు సర్పంచ్ భాగ్యమ్మ, కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు కె.ఇ.మల్లికార్జునగౌడ్, పార్లమెంట్ మైనారిటి సెల్ కార్యదర్శి మన్నన్ బాష తదితరులు పాల్గొన్నారు.

## వర్సిటీ పేరు మార్పు దుర్మార్గం

● కందుకూరులో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



కందుకూరు (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలోని ఉలవపాడులో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి టీడీపీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సంఘీభావం తెలిపారు. వర్సిటీ పేరు మార్చే వరకు తమ పోరాటం ఆగదని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిశీలకులు పొదిలి శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బురద నీటిలో కూర్చొని నిరసన తెలిపిన సుబ్బానాయుడు

● కావలిలో రోడ్ల దుస్థితిపై వినూత్న నిరసన





కావలి: (చైతన్యరథం) అక్టోబర్ 3 : కావలి రూరల్ మండలం తుమ్మలపెంట రోడ్ దుస్తితిపై నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... తుమ్మలపెంట రోడ్డును చూస్తుంటే నరకానికి దారి ఇది అన్నట్లుగా కనిపిస్తోందని, గతంలో ఈ రోడ్డు దుస్థితిపై ఆర్‌అండ్‌బి అధికారులకు వివరించడం జరిగిందని, నెలాఖరు వరకు గడువు అడిగారని అయినా ఇప్పటి వరకూ ఎటువంటి చర్యలు తీసుకోవడంపై అసహనం వ్యక్తం చేశారు. నిత్యం వేలాది మంది ప్రజలు ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నారని, నేషనల్ హైవేకు దగ్గరగా ఉండటంతో మత్స్యకారులకు అత్యవసరమైన రోడ్డుగా మారిందన్నారు. అలాగే పర్యాటక కేంద్రానికి వెళ్ళు రోడ్డు కాబట్టి దీనిని త్వరితగతిన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే రోడ్డు నిర్మాణానికి టెండర్లు పిలవడం జరిగిందని, కానీ స్థానిక వైసీపీ ఎమ్మెల్యే మాత్రం నిర్మాణానికి అడ్డుపడుతున్నారని అన్నారు. అభివృద్ధిపై శాసనసభ్యులు మాట్లాడలేక తెలుగుదేశం పార్టీ అభివృద్ధి అడ్డుకుంటుందని చేతకాని మాటలు మాట్లాడడం సమంజసం కాదని హెచ్చరించారు. ధైర్యముంటే తుమ్మలపెంట రోడ్డులోనే అభివృద్ధిపై చర్చకు రమ్మని సవాలు విసిరారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ నాయకులు బురదలో పొర్లుతూ దండాలు పెట్టి మరి రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని, ఇప్పటికైనా కళ్ళు తెరిచి నిర్మాణం చేపట్టాలని లేకపోతే జరగబోయే పరిణామాలకు అధికార పార్టీ వారు అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

## రాష్ట్రంలో విచ్చలవిడిగా వైసీపీ నాయకుల అక్రమ మైనింగ్

● ఇసుక మాఫియాను అడ్డుకోవాలని టీడీపీ శ్రేణుల నిరసన



మదనపల్లె (చైతన్యరథం) అక్టోబర్ 3 : రాష్ట్రంలో వైసీపీ నాయకుల మైనింగ్ మాఫియాకు అడ్డుఅదుపు లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా నదుల్లో లభించే ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించి పలువురు సొమ్ము చేసుకుంటున్నారు. వైసీపీ నేతల మైనింగ్ మాఫియాను అడ్డుకోవాలని డిమాండ్ చేస్తూ మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లి మండలం బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యేటీడీపీ ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆదేశాలు మేరకు టీడీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశారు. రాత్రి అయ్యిందంటే వందల కొద్దీ ట్రాక్టర్లు లారీలు సాయంతో నదిలోని ఇసుకను తవ్వేస్తున్నారని, ప్రశ్నించిన వారిపై దాడులకు సైతం తెగబడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లి క్లస్టర్ ఇన్‌చార్జ్ మునిరత్నం, రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి వెంకటేష్, బిసి నాయకులు లక్ష్మన్న, యువత అధ్యక్షులు చినబాబు, ప్రధానకార్యదర్శి గంటా మురళి, శ్రీనివాసులు, విజయ్, చెంద్రయుడు చంద్ర, ఖాసీం ఖాన్, గోపి, జయరాం, ఆనంద, శీనా, వెంకటేష్, జగన్మోహనరెడ్డి, సింహ, సోము, సూరి, బాషా బాబు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి ప్రదేశ్‌గా ఏపీని మార్చేసిన జగన్‌రెడ్డి

● తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మండిపాటు



తిరుపతి (చైతన్యరథం) అక్టోబర్ 3 : గంజాయి సాగు, మద్యం అమ్మకాలు, పేకాట వంటి అసాంఘిక కార్యకలపాలకు ఏపీ అడ్డాగా మారిందని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని గంజాయి ప్రదేశ్‌గా మార్చేశారని, ఆంధ్రప్రదేశ్‌కు పరిశ్రమలు,పెట్టుబడులు రావడంలో దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకొచ్చిన నారా చంద్రబాబునాయుడు పాలనకు... గంజాయికి, మద్యానికి బానిసలను చేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేస్తున్న జగన్‌రెడ్డి పాలనకు ఎంతో తేడా ఉందన్నారు. గంజాయితో రాష్ట్రం గజగజాలాడుతోందని, విద్యార్థులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనించకపోతే అంతే సంగతులనని, చదువుకునే వయస్సులో విద్యార్థులు.. మత్తుకు బానిసలవుతున్నారని తెలిపారు. గంజాయి మత్తు కోసం యువత ఎంతైనా ఖర్చు చేస్తున్నారు. ప్యాకెట్ మనీనే కాదు.. అప్పులు చేసి మరీ గంజాయి పీలుస్తున్నారు. బీటెక్, మెడికల్ స్టూడెంట్స్ మాత్రమే కాదు డిగ్రీ, ఇంటర్, చివరకు టెన్త్ విద్యార్థులను కూడా స్మగ్లర్లు టార్గెట్ చేశారని రవినాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోతే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున నిరసన చేపడతామని రవినాయుడు హెచ్చరించారు.

## పేరు మార్చి ఎన్టీఆర్‌ను ప్రజలకు దూరం చేయలేరు

● అమదాలవసలో కూన రవికుమార్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



ఆమదాలవలస (చైతన్యరథం) అక్టోబర్ 3: ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పును వ్యతిరేకిస్తూ సోమవారం టీడీపీ శ్రేణులు ఆముదాలవసలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కూన రవికుమార్ సంఘీభావం తెలిపారు. అనంతరం దీక్షలో కూర్చున్న ఆయన జగన్‌రెడ్డి హెల్త్ వర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి, తన తండ్రి పేరు పెట్టడం కక్ష సాధింపు చర్య కాదా అని మండిపడ్డారు. ఆయన దుర్మార్గ పాలనకు ప్రజలే చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు. ఎన్టీఆర్ పేరు మార్చినంత మాత్రనా ఎన్టీఆర్‌ను ప్రజల నుంచి దూరం చేయలేరని వ్యాఖ్యానించారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించే వరకు తాము పోరాటం కొనసాగిస్తామని కూన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ పేరు మార్పు చారిత్రీక తప్పిదం

● వెంకటగిరిలో టీడీపీ శ్రేణుల ఆందోళన



వెంకటగిరి (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెంటనే వెనక్కు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ డిమాండ్ చేశారు. నగరంలోని వెంకటగిరి పాత బస్టాండ్ ప్రాంతంలో టీడీపీ శ్రేణులు ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు. వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తిరిగి కొనసాగించాలని లేదంటే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున దీక్ష చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో బీరం రాజేశ్వరరావు, అవ్వారు సత్యనారాయణ, కొల్లాపూరి సుధాకర్, మోమిడి నరసింహులు, మందా వెంకటరమణ, ఘట్టమునేని వెంకటరమణ, మచ్చులా వేణు, ముద్ద శివ ప్రసాద్ రెడ్డి, బొడ్డు వెంకటయ్య, మొలవయుల హరికృష్ణ, డక్కిలి మండలాల అధ్యక్షులు, పోలేరమ్మ ట్రస్ట్ బోర్డు మాజీ చెర్మెన్, మాజీ కౌన్సిలర్లు, మాజీ జడ్పీటీసీలు, పార్లమెంట్ నాయకులు, పట్టణ కమిటీ, అనుబంధ కమిటీ నాయకులు, రూరల్ మండల కమిటీ, అనుబంధ కమిటీ నాయకులు, డక్కిలి మండల కమిటీ, అనుబంధ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లులో మూడవ రోజు రిలే నిరాహార దీక్ష

● సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్



గుంతకల్లు (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్చుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జోవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గుంతకల్లు పట్టణంలో ముస్లిం మైనారిటీల ఆధ్వర్యంలో మూడవ రోజు టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. జితేంద్రగౌడ్ సంఘీభావం తెలిపారు. వైద్య రంగానికి తలమానికంగా ఉండే హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్చడం ఎన్టీఆర్ అభిమానుల్ని ఎంతో బాధించిందని, ఎన్టీఆర్ పేరు తిరిగి నియమించే వరకు తమ పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫజులు, కొలిమి ఇస్మాయిల్, రంజాన్, ఆటో ఖాజా, రహిమాన్, మహమ్మద్ రఫిక్, తిక్కస్వామి, బొట్టు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో 8వ రోజు రిలేనిరాహార దీక్ష

● పాల్గొన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్



తిరువూరు: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం దారుణమని తిరువూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తిరువూరు పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ వద్ద టీడీపీ శ్రేణులు 8వ రోజు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు దేవదత్ సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఖండించారు. వెంటనే ప్రభుత్వం వర్సిటీ పేరు మార్చుతూ ఇచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి రామారావు, సంకురాత్రి జనార్ధన్‌రావు, కొత్తపల్లి ఆనంద్ స్వరూప, రాజవరపు శ్రీనివాసరావు, నాగుబండి రామకృష్ణ, ఇనుగంటి మురహరి రావు, మొగపర్తి సత్యం, చింతల వెంకటరెడ్డి, వాకడాని లక్ష్మి నారాయణ, అత్తనూరి శ్రీనివాసరావు, మర్శకట్ల కుమార్, కోట వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గం

● చిలకలూరిపేటలో టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష



చిలకలూరిపేట (చైతన్యరథం) అక్టోబర్ 3: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడాన్ని నిరసిస్తూ చిలకలూరిపేటలో మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సయ్యద్‌ఖాన్ అధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం దీక్ష చేస్తున్న వారికి నల్లజెండాలు కప్పి నిరసన దీక్షలో కూర్చున్నారు. అనంతరం మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... ఎన్టీఆర్ పేరు మార్చి జగన్‌రెడ్డి ప్రభుత్వం చారిత్రీకమైన తప్పు చేసిందని, వెంటనే వర్సిటీ పేరును తిరిగి నియమించాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత స్థానిక మంత్రి విడదల రజనీకి లేదని, చంద్రబాబుకు, పార్టీకి వెన్నుపోటు పొడిచింది వాస్తవం కాదా? అని నిలదీశారు. వైసీపీ నేతలు నోరు అదుపులోకి పెట్టుకుంటే మంచిదని, వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. దీక్షలో కూర్చున్న వారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాక కార్యదర్శి మున్సిపల్ ప్రతిపక్ష నేత జమాల్ భాషా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ ఐ-టి.డి.పి కోఆర్డినేటర్ మారెళ్ల అప్పారావులకు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిబోయిన సాంబశివరావు, మద్దుమాల రవిబాబు, గుర్రం నాగ పూర్ణ చంద్రరావు, నంబూరి ఆంజనేయులు, జరీనా సుల్తానా, పోపూరి లక్ష్మి, నజీరున్నీసా బేగం, అన్నపురెడ్డి లక్ష్మి, రాయి పద్మ, షేక్ బషీరునిషా, గొట్టిపాటి చైతన్య, గణపవరం గ్రామ నాయకులు సలిసం శ్రీనివాసరావు, రావిపాటి కోటేశ్వరరావు, గూటిముక్కల సంజీవ్ కుమార్, ఆరో వార్డు నాయకులు ఆరె మల్లికార్జున రావు, అశ్వర్ధాటి నాగేశ్వరరావు, ముడవతు గోపీనాయక్, జనపారెడ్డి నాగేశ్వరరావు, ఎస్కే సుభాని, మేకపోతుల అశోక్‌లు ఉన్నారు. దీక్షలో చేపట్టిన వారికి, పార్టీ కౌన్సిలర్లు గంగా శ్రీనివాస రావు( 4వ వార్డు), కొత్త కుమారి (8వ వార్డు), కనమర్లపూడి లక్ష్మీ తిరుమల (21 వ వార్డు), కూనల ప్రమీల (22 వ వార్డు) కంచర్ల కరుణ (23 వ వార్డు), రాయని హరిత (36 వ వార్డు), పాములపాటి శివ కుమారి (37 వ వార్డు), జంగా సుజాత (38వ వార్డు) తదితరులు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

# సీఐడీ పోలీసుల వ్యవహారశైలి దారుణం

● మండిపడ్డ విశాఖ పార్లమెంటరీ లీగల్ సెల్



విశాఖపట్నం(చైతన్యరథం) అక్టోబర్ 3 : చింతకాయల విజయ్‌కు సీఐడీ పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేయడం, 41 నోటీసులు ఇచ్చే నెపంతో విజయ్ ఇంట్లోని కుటుంబ సభ్యులతో పోలీసులు ప్రవర్తించిన తీరు దారుణంగా ఉందని విశాఖ పార్లమెంటరీ లీగల్ సెల్ అధ్యక్షులు కె.వి స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రంలో సీఐడీ పోలీసుల వ్యవహారశైలీపై అనేక అనుమానాలు ఉన్నాయని, ఎటువంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, ఇంటిలో ఉన్న చిన్నారులను, పనివారిని భయ భ్రాంతులకు గురి చేయటమే కాకుండా, చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ఇదే సమావేశంలో దసపల్లా భూముల ఆక్రమణకు సంబంధించిన విషయాలపై కూడా చర్చించింది. దస్పల్ల భూములు ప్రజల ఆస్తి అని, ప్రజలకు చెందే వరకు టిడిపి లీగల్ సెల్ కలిసి పోరాటం చేస్తుందని, దసపల్లా భూములపై అక్రమ జీవోలను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గిరిధర్, కార్యవర్గం శోభన్ బాబు, రాజశేఖర్, వేణు, సుబుద్ధి, విశ్వనాధ్, పల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడాలి : దేవినేని ఉమా



- గొల్లపూడిలో వర్సిటీ పేరు మార్పుపై టీడీపీ శ్రేణుల రిలే నిరాహార దీక్ష

మైలవరం (చైతన్యరథం) అక్టోబర్ 3 : విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పేరు మార్పుపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ... ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు దుర్మార్గమని, ప్రభుత్వ వ్యతిరేక విధానాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు జగన్‌రెడ్డి మహనీయుల పేర్లు తొలగించి నీచ రాజకీయం చేస్తున్నాడని మండిపడ్డారు. దసరా నవరాత్రుల్లో పెద్దఎత్తున అధికారం దుర్వినియోగం అవుతుందని, విజయవాడ కనక దుర్గమ్మగుడిని వైసీపీ నాయకులు అడ్డాగా మార్చుకుని దోచుకుంటున్నారని అన్నారు. మూలా నక్షత్రం రోజు ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలయ అభివృద్ధికి గతంలో ప్రకటించిన రూ.70 కోట్ల నిధుల వినియోగంపై నోరు మెదపలేదన్నారు. దుర్గగుడిపై మాజీ మంత్రి వెల్లంపల్లి తన అనుచరుల హంగామా ఎక్కువగా ఉందని, వారికి కావాల్సిన వారికే దగ్గర ఉండి దర్శనాలు చేయిస్తున్నారని అన్నారు. పాలకపక్ష నవరాత్రి ఏర్పాట్లను, వాటిలోని లోపాలను ఎత్తి చూపడానికే తాను స్వయంగా క్యూలైన్లో నడుచుకుంటూ కొండపైకి వెళ్లానని, క్యూలైన్లో ఏర్పాటుచేసిన జీఏ వైర్లు సామాన్య భక్తులకు గాయాలు పాలు చేస్తున్నాయన్నారు. ఈ ప్రజా కంటగా పాలన చేస్తున్న సర్కార్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రజలు రాబోయే రోజుల్లో సాగనంపటానికి సిద్ధంగా ఉన్నారని దేవినేని ఉమా వ్యాఖ్యానించారు.

# 'కాపు' పెట్టిన తప్పుడు పోస్టులపై చర్యలు తీసుకోవాలి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం: రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సామాజిక మాధ్యమాల్లో తనపై తప్పుడు ప్రచారం సాగిస్తూ, దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాడని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సచివాలయ వ్యవస్థను రద్దు చేస్తామని తాను ప్రకటించినట్లు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తన అధికారిక ఫేస్‌బుక్ ద్వారా చేస్తోన్న తప్పుడు ప్రచారంపై సోమవారం ఉదయం రాయదుర్గం పట్టణ సి.ఐకి ఆయన లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసు స్టేషన్ ఆవరణలో విలేఖర్లతో మాట్లాడారు. గ్రామ సచివాలయ వ్యవస్థను తమ పార్టీ అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని తానెక్కడ వ్యాఖ్యలు గాని, ప్రకటనలు గాని చేయలేదని స్పష్టం చేశారు. స్వయంగా ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీ పే.టీ.ఎమ్ కూలీలు వాస్తవాలు తెలుసుకోకుండా వాట్సాప్ గ్రూప్, ఫేస్‌బుక్‌ల ద్వారా 'కాపు' పెట్టిన తప్పుడు పోస్టలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారన్నారు. పనికిమాలిన, పిచ్చి చేష్టలతో ఎమ్మెల్యే కాపు విలువలు లేని రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాపు మానసికస్థితి సరిగ్గాలేకనే ఇలాంటి తప్పుడు ప్రచారాలతో పిచ్చోడిలా ప్రవర్తిస్తున్నాడన్నారు. ఇలాంటి అసత్యమైన ఆరోపణలు చేయడం మానుకొని, విలువలతో కూడిన రాజకీయాలు చేయాలని ఎమ్మెల్యేకి హితవు పలికారు.

## ప్రజాభిమానం కోల్పోయిన టీడీపీ కార్యకర్తలపై దాడులా?

గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే 'కాపు'నకు ప్రజాభిమానం లేక, టీడీపీ కార్యకర్తలను దుర్భాషలాడుతూ, రెచ్చగొడుతున్నాడన్నారు. నేరుగా టీడీపీ కార్యకర్తల ఇళ్లకు వెళ్లి తనతో ఫోటో దిగాలని లేకపోతే నీ అంతు చూస్తానని బెదిరింపులకు దిగుతున్నాడన్నారు. ఆదివారం బిటిపిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ



కార్యకర్త మూర్తిపై దౌర్జన్యం చేసి, కొట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పక్కనే ఉన్న వైసిపి నాయకులు కూడా మూర్తిపై దాడి చేశారన్నారు. ఈ తతాంగం అంతా గుమ్మఘట్ట ఎస్సై కళ్ల ముందే జరిగిందని కాలవ తెలిపారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి వాస్తవాలను కప్పి పుచ్చి, కోడి కత్తి డ్రామాలకు తెరలేపారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఇళ్ల మీదకు గాని, వాళ్ల జోలికి గాని వస్తే, తాట తీస్తామని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని హెచ్చరించారు. కాపు నీచ సంస్కృతిని, దౌర్జన్యాలను ప్రజల ముందుకు తీసుకురావడానికి తెలుగుదేశం పార్టీ వెనకడుగు వేయదని ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్లు కురుబప్రశాంతి, బళ్లారి జ్యోతి, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య సెల్ అధ్యక్షుడు గాజుల వెంకటేశులు, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు కడ్డిపూడి మహబూబ్ బాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇనాయత్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు పూజారి తిప్పయ్య, మాజీ కౌన్సిలర్ బండి భారతి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కాలవ సన్నన్న, కెపి దొడ్డి నాగరాజు, మోహన్ రంగ,కెడిమి తిప్పేస్వామి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, ఎల్లప్ప, కొండాపురం శ్రీన,పైతోట అంజి, కరెన్న, సిమెంట్ శీనా, సిరిగేదొడ్డి తిప్పేస్వామి, అగ్రహారం కిరణ్, నేత్రపల్లి గంగాధర్, ఎంపీటీసీ వెుండి మల్లి, గంగాధర్,రంగస్వామి, ఆటో మల్లెషి, బిటిపి మూర్తి, చిన్ని కృష్ణ, రవి చంద్ర, దాసరి సత్తి, అశోక్, ఘోర ఖలందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పొట్టకొట్టద్దు

- నీలాపురం ప్రభాకర్‌రెడ్డి



కమలాపురం: చెరువులకు నీళ్లు మళ్లించి లేటపల్లె వద్ద కట్టలు తెంప్పి రైతుల పొట్ట కొట్టద్దు అని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు నీలాపురం ప్రభాకర్ రెడ్డి కోరారు. గత నెల 11వ తేదీ నాడు లేట్టపల్లె గ్రామం వద్ద కమలాపురం మరియు చదిపిరాళ్ల చెరువులకు నీటి మళ్లింపు చేయడం జరిగిందని, అందులో భాగంగా దాదాపు రెండు కిలోమీటర్ల మేర కాల్వపూడికతీసి నదిలో ఏటికి అడ్డుగా ఒకటిన్నర కిలోమీటర్ మేరా కట్ట పోసి నీరు మళ్లించారని తెలిపారు. నాటినుండి నేటి వరకు నది నుండి సజావుగా నీటి ప్రవాహము వల్ల చెరువులు కూడా పూర్తిస్థాయిలో నిండాయని, పుత్త నరసింహారెడ్డి ఇప్పటికే దాదాపు రెండు లక్షల రూపాయలు వెచ్చించి శ్రమతో కూడుకున్న ఈ పనిని రైతుల సంక్షేమం కోసం చేయడం జరిగింది. దయచేసి ఎవరూ కూడా కట్టను తెంచే ప్రయత్నం చేయకూడదని కోరారు. ఆ రెండు చెరువుల పైన వేలాది మంది రైతులు రైతు కుటుంబాలు మరియు కూలీలు ఆధారపడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల కన్వీనర్ రాఘవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అంకిరెడ్డి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, నియోజకవర్గ రైతు అధ్యక్షుడు నీలాపురం ప్రభాకర్ రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎర్రబల్లి చిన్నసుబ్బారెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మల్లేష్ రాయల్, బిసి జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ యాదవ్, మైనార్టీ నాయకులు హైదర్, టిఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి హుసేన్ ఖాన్, ఐటీడీపి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, పాచికల పాడు సుబ్బారెడ్డి, సుధాకర్, కాపు నాయకులు రెడ్డయ్య తదితరులు పాల్గొన్నారు

# హెల్త్ వర్సిటీ పేరు మార్పు నీచం : గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం: హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చి వైయస్సార్ పేరు పెట్టాలనుకోవడం నీచమైన చర్యని యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు నిరసన దీక్షలు చేపట్టారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్నే రవీంద్ర, మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# గురజాలలో టీడీపీ శ్రేణుల భారీ నిరసన ర్యాలీ

● ఎన్టీఆర్ పేరుమార్పుపై ప్రజాబ్యాలెట్



గురజాల (చైతన్యరథం) అక్టోబర్ 3 : విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం దాచేపల్లి టౌన్‌లో టీడీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. సోమవారం దాచేపల్లి మండల మరియు దాచేపల్లి టౌన్ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురజాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో దాచేపల్లి టౌన్‌లోని కారంపూడి రోడ్డు దగ్గర నుండి ఆర్.అండ్.బి బంగ్లా సెంటర్ మీదుగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విజయవాడ హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజాభిప్రాయ సేకరణ కోసం బ్యాలెట్ బాక్స్‌ను రూపొందించి ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ నిరసన దీక్షలో దాచేపల్లి మండల, దాచేపల్లి టౌన్, మాచవరం, పిడుగురాళ్ల మండలం, పిడుగురాళ్ల టౌన్, గురజాల టౌన్, గురజాల మండలాల కన్వీనర్లు, రాష్ట్ర, జిల్లా వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకులు, అన్ని విభాగాల నియోజకవర్గ అధ్యక్షులు, అన్ని విభాగాల మండల అధ్యక్షులు, అన్ని మండలాల తెలుగు యువత అధ్యక్షులు, ఐ టిడిపి కో-ఆర్డినేటర్లు, మరియు అన్ని గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పేరును తిరిగి మార్పు చేసే వరకు ఆందోళనలు

● జగన్మోహన్‌రెడ్డి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గం

చిలకలూరిపేట (చైతన్యరథం) అక్టోబర్ 3 : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీగా పేరు మార్చడాన్ని నిరసిస్తూ, చిలకలూరిపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు రెండో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. శారద హైస్కూల్ మాజీ చైర్మన్ మద్దుమాల రవి అధ్యక్షత వహించిన ఈ దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుత ఎన్టీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెడితే ఆ పేరు తొలగించడానికి ఏమి నైతిక హక్కు ఉందని నిలదీశారు. వైసిపి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసుకున్న మెడికల్ కాలేజీలకు వైయస్సార్ పేరు పెట్టుకోవచ్చు కదా అని హితవు పలికారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి జగన్మోహన్‌రెడ్డి ఇటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం దుర్మార్గమన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని



డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇటువంటి అనుచిత నిర్ణయాలు తీసుకుంటే టిడిపి ప్రజా పోరాటం ద్వారా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. అనంతరం, సాయంత్రం ఐదు గంటలకు దీక్షలో కూర్చున్న వారికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముప్పాల హనుమంతరావు, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, చిలకలూరిపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండా వీరయ్య, ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ ఏలూరి తిరువతయ్య, ఆరో వార్డు అధ్యక్షులు అరె మల్లికార్జునరావు దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.

# వర్సిటీ పేరు మార్పు నిర్ణయం వెనక్కి తీసుకోవాలి



వినుకొండ (చైతన్యరథం) అక్టోబర్ 3 : యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పును నిరసనగా వినుకొండ మండల తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శివయ్య స్తూపం సెంటర్ నందు టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. శిబిరానికి మద్దతుగా పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు హాజరై సంఘీభావం తెలియజేశారు. అనంతరం సాయంత్రం దీక్ష చేస్తున్నవారికి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప జేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ... హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేవారు. జగన్‌రెడ్డికి చేతనైతే నూతనంగా కాలేజీలు ఏర్పాటు చేసి వాటికి ఆయన తండ్రి పేర్లు పెట్టుకోవాలని, అంతేకానీ ఎప్పుడో నిర్మించిన వాటికి ఉన్న పేర్లను తొలగించి ఇతరుల పేర్లు పెట్టడం దుర్మార్గమన్నారు. ఈ విషయాన్ని తాము వదిలి పెట్టే ప్రసక్తి లేదని, ఈ విషయాన్ని జాతీయస్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమం గోరంత... జగన్ దోపిడీ కొండంత

● చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు పంపిణీ చేసిన మన్నవ మోహన కృష్ణ



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 3 : నల్లచెరువు 14వ లైనులోని నిరుపేద కుటుంబాలకు ఉపాధి నిమిత్తం మన్నవ మోహనకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ తరుపున తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ నాయకులు మన్నవ మోహన కృష్ణ చిరు వ్యాపారులను పలకరించి, వారు ఎదుర్కుంటున్న సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఉచితంగా తోపుడు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని, పది మందికి సాయం చేయడం పార్టీ సిద్ధాంతమన్నారు. పేదవారికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటానని మోహనకృష్ణ ప్రకటించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చాక పేదవాడి బతుకు దుర్భరంగా మారిందని, కుడి చేత్తో పది రూపాయిలు ఇచ్చి, ఎడమ చేత్తో వంద రూపాయిలు కొట్టేస్తున్న గజ దొంగ జగన్ అని అన్నారు. సంక్షేమం గోరంత... జగన్ దోపిడీ కొండంత, ఈ తెలివి తేటలేవో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో చూపిస్తే ఇలా పేదలు ఇంత ఇబ్బంది పడే పరిస్థితి వచ్చేది కాదు కదా? ఒక్క అవకాశమని చెప్పి అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ అతని అనుచరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని, ప్రజలు మళ్లీ వైసీపీకు ఓటేసి పొరపాటు చేయొద్దని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత పెరిగిన నిత్యవసర సరుకులు వ్యత్యాసాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అంటూ అడ్డగోలుగా పన్నులు పెంచి ప్రజల్ని జగన్ దోచుకుంటున్నారని పన్నుల భారం తగ్గి సామాన్యులు బ్రతకాలంటే జగన్ ప్రభుత్వం పోయి చంద్రన్న ప్రభుత్వం రావాలని మన్నవ మోహన కృష్ణ అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మన్నవ రఘు, గుంటూరు పార్లమెంట్ బీసీ ప్రధాన కార్యదర్శి, టీఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంత నాగ గౌడ్, 36వ డివిజన్ నాయకులు శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాదాల చిన్న కొండలరావు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ బాజి, గుంటూరు పార్లమెంట్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, 24 డివిజన్ నాయకులు బాబు, 19వ డివిజన్ టీడీపీ నాయకులు సాంబయ్య, సుబ్బారావు, కోటేశ్వరవు, గురువులు, పులి కృష్ణ, రామకృష్ణ, నైజాం బాబు, పోక రవి, కిషోర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


పేదింటి ఆడబిడ్డకు
పెళ్ళి కానుక
ఎగ్గొట్టింది
ఎవరు జగన్ రెడ్డి?
• 2017లోనే చంద్రబాబుగారు ప్రారంభించిన పెళ్లికానుక పథకాన్ని అధికారంలోకి రాగానే ఆపేసింది మీరు కాదా?
• కల్యాణమిత్రల ఆందోళనలు నిజం కాదా?
• పేరు మార్చి మూడున్నరేళ్లయింది.
GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
B.C.Welfare Department - Implementation of the new scheme "Chandranna Pelli Kanuka" for providing financial assistance to BC Brides at the time of marriage - Orders - Issued.
BACKWARD CLASSES WELFARE (C) DEPARTMENT
G.O.Ms.No.32
Dated.30.10.2017
Read :-
"Chandranna Pelli Kanuka"
jayawada Lr.Rc.No.G/2565/2017,
Dated.30.10.2017
Read :-
below poverty line BC communities at
nent of Andhra Pradesh have decided
dranna Pelli Kanuka" - with an
• Reduction in the incidence of child marriages;
• To ensure protection for women from domestic violence;
• To encourage the poor BC Communities to register their marriages;
• To boost the satisfaction and happiness index of the society.
కోర్టు చివాట్లు పెడితే తప్ప
పేదింటి ఆడపిల్ల
గుర్తుకురాలేదా?

# తాలిబాన్‌ల తాత... డిఎస్పీ చైతన్య!

- జగన్ రెడ్డి జమానాలో మరో ఆణిముత్యం
- తాడిపత్రి డిఫాక్టో ఎమ్మెల్యేగా డిఎస్పీ చైతన్య యాక్షన్
- వైసిపి ప్రజాప్రతినిధులకు మించి ఓవరాక్షన్
- బాధితులపైనే తప్పుడు కేసులు... స్టేషన్‌లో చిత్రహింసలు
- పోలీస్ స్టేషన్‌ను సెటిల్మెంట్లకు అడ్డగా మార్చిన ఘనుడు

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అనంతపురం)



అయిదేళ్లకోసారి ఎన్నికయ్యే ప్రభుత్వంలో ఎవరున్నా ఈరోజు ఉండొచ్చు...రేపు ప్రజలు ఆగ్రహిస్తే ఇంటికెళ్లవచ్చు... ప్రజాస్వామ్యంలో ఇది సహజంగా జరిగే ప్రక్రియ. అయితే ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రజలపక్షాన నిలబడి ఉండేలా పటిష్టమైన వ్యవస్థలకు ప్రాణప్రతిష్ట చేశారు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. ఆంధ్రప్రదేశ్‌లో గత మూడేళ్ల జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి. అధికారపార్టీ చేతిలో వ్యవస్థలు కీలుబొమ్మలుగా మారాయి. దైనందిన జీవితంలో సంఘ వ్యతిరేకశక్తులనుంచి ఎదురయ్యే ఇబ్బందులను చెప్పుకోవడానికి ఎక్కడికి వెళ్లాలో తెలియక సామాన్యుడు నరకయాతన అనుభవిస్తున్నాడు. న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా సంబంధిత పోలీసు అధికారుల వద్దనుంచి ఎటువంటి అవాంఛనీయ సమాధానం లేదా వికృత చర్యలు ఎదురవుతాయోనని తీవ్ర భయాందోళన గురవుతున్నారు. ముఖ్యంగా గత మూడేళ్లలో రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఇదివరకెన్నడూ లేనివిధంగా భ్రష్టుపట్టిపోయింది. కొందరు కళంకిత పోలీసు అధికారులు తాము బాధ్యతాయుతమైన ఉద్యోగ విధుల్లో ఉన్నామని మర్చిపోయి అచ్చంగా అధికారపార్టీ సేవలో నిమగ్నమయ్యారు. పోలీసు మాన్యువల్, నిబంధనలను అడ్డగోలుగా తుంగలో తొక్కుతూ వ్యవ స్థకే మచ్చతెస్తున్నారు. అదేమని ప్రశ్నించే ప్రతిపక్షాలు, సామాన్య ప్రజల గొంతు నొక్కడమే పనిగా పెట్టుకున్నారు. ఆ కోవకు చెందిన వారిలో ముందువరసలో ఉన్నారు తాడిపత్రి డిఎస్పీ చైతన్య. ఈయన తాడిపత్రి డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఒక పోలీసు అధికారిగాకాక అచ్చంగా వైసిపి ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. సామాన్యులపై అత్యంత కర్కశంగా వ్యవహరిస్తూ తాలిబాన్లను తలపిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే తాడిపత్రి నియోజక వర్గానికి డిఎస్పీ చైతన్య అనధికార శాసనసభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. పోలీస్‌స్టేషన్‌ను సెటిల్మెంట్లకు అడ్డగా మార్చి భ్రష్టుపట్టించారు. ప్రశ్నించే గళాలను తప్పుడు కేసులు, వేధింపులతో గొంతునొక్కుతూ పోలీ సు వ్యవస్థకే మాయని మచ్చగా మారారు. డిఎస్పీ చైతన్య వ్యవహారంపై చైతన్యరథం ఆరా తీసినపుడు పలు ఆసక్తికర టమైన విషయాలు వెల్లడయ్యాయి. ఆ వివరాలు మీ కోసం...!

## అణువణువునా అధికారమదం!

డిఎస్పీ చైతన్యలో 24/7 అధికార మదం మూర్తీభవించి ఉంటుంది. తాను పోలీస్ స్టేషన్ లో చేసే అడ్డగోలు వ్యవహారాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఆయన పలు జాగ్రత్తలు వహిస్తారు. తమ నోటిదూల, చేయిదురుసు పనులు ఎవరి కంట పడకుండా ఉండేందుకు బాధితులుగానీ, కిందిస్థాయి అధికారులు గానీ ఆయనను కలవాలనుకుంటే సెల్ ఫోన్ లు బయటే అప్పగించి రావాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా స్పై కెమెరాలు పెడతారేమోనని ముందుగా కానిస్టేబుల్ తో చెక్ చేయిస్తారు. తాడిపత్రి సబ్ డివిజన్ పోలీసు కార్యాలయంలో చైతన్యను కలిసేందుకు వెళ్లే వారు ఎవరైనా ఆయన ఎదుట నిలబడి మాట్లాడాల్సిందే. కుర్చీలు ఉన్నా... కనీసం ఆయన కూర్చోమని అనరు. నిలబడే తన బాధను చెప్పుకోవాలి. డీఎస్పీ లోపల ఏదైనా సెటిల్ మెంట్ లో ఉంటే కార్యాలయానికి వెళ్లేవారు ఎంత సేపైనా వేచి ఉండాల్సిందే. ఒకస్థాయి వైసీపీ నాయకులు వస్తే మాత్రం ఆయన ప్రవర్తనలో కొంచెం మార్పు ఉంటుంది.. వెంటనే కలవడానికి అనుమతిస్తారు. సబ్ డివిజన్‌లో ఏం జరిగినా బయటకు పొక్కకూడదు. మీడియాకు తెలిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత వహించాల్సి ఉంటుందని హుకుం జారీచేశారు. సబ్ డివిజన్ పరిధిలో ఏ సెటిల్ మెంట్ అయినా డీఎస్పీ చైతన్య ద్వారానే జరగాలి. మీడియాకు తానే చెప్పాలి. ఇటీవల ఓ ఆర్ఎంపీ వైద్యుడు సైబర్ నేరగాళ్ల వలలో పడి రూ.15 లక్షలు పోగొట్టుకొని న్యాయం కోసం డిఎస్పీ చైతన్యను ఆశ్రయించాడు. ఆయనకు న్యాయం చేయ కపోగా తన పట్ల, తన భార్య పట్ల అసభ్యకరంగా మాట్లాడి అవమానాలకు గురిచేయడంతో ఆయన మన స్థాపం చెంది కొద్దిరోజులు కన్పించకుండా పోయారు. చివరకు కర్నాటకలో ఉన్నట్లు తెలుసుకొని కుటుంబసభ్యులు ఊరట చెందారు. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన సామాన్య ప్రజలపై చెప్పలేని భాషలో బూతులు తిడుతుండటంతో డిఎస్పీ వద్దకు వెళ్లేకంటే మిన్నకుండా ఉండిపోవడమే బెటరని తాడిపత్రి ప్రజలు భావిస్తున్నారు.

## ఎస్ఐలే కలెక్షన్ ఏజంట్లు!

డిఎస్పీ చైతన్య డబ్బులు వసూలు చేయటంలో తన చేతికి మట్టి అంటకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. ప్రజలకు భద్రత కల్పించాల్సిన కిందిస్థాయి పోలీసు అధికారులను బ్రోకర్లుగా మార్చుకొని డబ్బులు వసూళ్లు చేయిస్తున్నారు. పెదవాడకి చెందిన రాజశేఖర్‌రెడ్డి, తాడిపత్రికి చెందిన ధరణిబాబు అనే ఎస్సైలను, ఏఎస్సై రాముని మధ్యవర్తులుగా నియమించుకుని వసూళ్ల కోసం వారికి ప్రత్యేకమైన టార్గెట్లు ఇచ్చారు. గుత్తిలో సుధాకర్ యాదవ్ అనే ఎస్సై నిబంధనల మేరకు వ్యవహరించి ఇసుక లారీలను అడ్డుకొని తమ కలెక్షన్లకు గండి కొట్టారన్న అక్కసుతో ఆయనను రాత్రికి రాత్రి బదిలీ చేయించారు. గ్రానైట్ వ్యాపారుల నుంచి నెలకు రూ.25 లక్షలు, ఇసుక వ్యాపారుల నుంచి నెలకు రూ.20 లక్షలు, హోటల్స్ అసోషియేషన్ నుంచి నెలకు రూ.5 లక్షలు, బార్ అసోషియేషన్ నుంచి నెలకు రూ.15 లక్షలు, కాంట్రాక్టర్ల నుంచి నెలకు రూ.10 లక్షలు, సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి నెలకు రూ.3 లక్షలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి నెలకు రూ.5 లక్షల రూపాయల చొప్పున వసూలుచేస్తున్నారు. ఇక్కడ సంపాదించిన పాపపు సొమ్మునంతా బెంగుళూరు రియల్ ఎస్టేట్ పై పెట్టుబడిగా పెడుతూ కోట్లరూపాయలు గడిస్తున్నారు.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

## ముస్లిం మైనారిటీలు, అసహాయులపై అమానవీయం!

తాడిపత్రి పోలీసు డివిజన్ పరిధిలో న్యాయం కోసం పోలీసుస్టేషన్లకు వచ్చే ముస్లిం మైనార్టీలు, బడుగు, బలహీనవర్గాల వారంటే డిఎస్పీ చైతన్యకు అత్యంత చులకన భావం. వారిపట్ల తీవ్ర అవమానకరమైన రీతిలో ప్రవర్తిస్తూ ఒక్కోసారివారిపై చేయిహాడా చేసుకుంటూ జులుం ప్రదర్శిస్తుంటారు. తాడిపత్రి విజయనగర్ కాలనీకి చెందిన మైనార్టీ యువకుడు జాకీర్ యల్లనూరు మండలం గడ్డంవారి పల్లి సమీపంలో సుమారు నెలరోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో హత్యకు గురయ్యాడు. విషయం తెలిసిన వెంటనే స్థానిక ఎస్ఐతో కలసి సంఘటన స్థలానికి చేరుకున్న డిఎస్పీ చైతన్య మృతదేహాన్ని బూటు కాలుతో అటూ ఇటూ నెడుతూ అత్యంత అమానవీయంగా వ్యవహరించి ముస్లింల మనోభావాలను గాయపర్చారు. సాధారణంగా ఏవిధంగా కన్ను మూసినా తమవారి మృతదేహాలను ముస్లింలు ఎంతోపవిత్రంగా చూసుకుంటారు. చక్కగా శుభ్రపరిచి కొత్తబట్టలు కట్టి, చనిపోయిన వ్యక్తి ఆత్మశాంతించాలని నమాజ్ చేసి మరి శ్మశానానికి తీసుకెళ్లి అంతి మసంస్కారాలు నిర్వహిస్తారు. మానవత్వం ఉన్నవారెవరైనా సెంటి మెంటుతో కూడిన మృతదేహాల విషయంలో అత్యంత సున్నితంగా వ్యవహరిస్తారు. మానవత్వమంటేనే తెలియని డీఎస్పీ చైతన్య ముస్లిం సోదరుడి మృతదేహాన్ని బూటు కాలుతో తంతూ రాష్ట్రంలోని లక్షలాదిమంది ముస్లింల మనోభావాలను దెబ్బ తీశారు. అయితే జగన్‌రెడ్డి జమానాలో ఇదికొత్తేమీ కాదు. గతంలో కర్నూలులో అబ్దుల్ సలామ్ కుటుంబంపై దొంగతనం నేరంమోపి వేధించడంతో యావత్ కుటుంబం రైలుపట్టాల కిందపడి ఆత్మహత్య చేసుకుంది.